https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

మంగళవారం | 25-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 327 | నిజామాబాద్ | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## కేసీఆర్, కేటీఆర్‌కు

# బీజేపీ రక్షణ

### వారిని కాపాడుతున్నది కిషన్‌రెడ్డి, సంజయే

**ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును అమెరికా నుంచి ఎందుకు రప్పించట్లేదు**

**మేం కులగణన చేపడితే.. బీజేపీ కుట్రలు**

**పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి**

నిజామాబాద్ (ప్రజాకలం ప్రతినిధి):

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టు కాకుండా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లే కాపాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ కేసులో నిందితులైన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అమెరికాకు పారిపోతే.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కి ఇది సాధ్యం కావడంలేదా? అని ఎద్దేవా చేశారు. ఆ ఇద్దరిని రాష్ట్రానికి తీసుకువచ్చిన 48 గంటల్లోనే తాము బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తామని ప్రకటించారు. "కేసీఆర్ ఢిల్లీకి వచ్చి చీకట్లో మీ కాళ్లు పట్టుకున్నందునే వారిని అమెరికా నుంచి రప్పించడంలేదు" అని సీఎం ఆరోపించారు. బండి సంజయ్ ఇప్పటికైనా ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును తెచ్చి తమకు అప్పగించాలన్నారు. ఈ కేసులో జైలుకు పంపించిన రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావుకు పది నెలల తర్వాతే బెయిల్ వచ్చిందని గుర్తు చేశారు. హరీశ్‌రావు కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో ఫైళ్లన్నీ తీసుకెళ్లిన ఈడీ అధికారులు.. కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఢిల్లీ వెళ్లని బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ ఇప్పుడెందుకు వెళ్తున్నారో, కేంద్ర మంత్రులను ఎందుకు కలుస్తున్నారో అర్థం కావడంలేదా? కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన కేటీఆర్ రాష్ట్రానికి చిల్లిగవ్వయినా తెచ్చారా? తెలంగాణకు నిధులు కావాలంటే మాతో కలిసి రావాలి కదా! మీరిద్దరూ చీకట్లో కలిసేది ఎందుకు? బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చీకట్లో ఒప్పందాలు చేసుకునేందుకే కలుస్తున్నారు" అని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రానికి నిధుల కోసం తాము రోజూ పోరాడుతున్నామని, నిధులెలా తేవాలో తమకు తెలుసన్నారు.

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం..**

తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, కుట్రలు, కుతంత్రాలు చేసి బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. కేసీఆర్ ఫామ్‌హౌసలో కూర్చొని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను నిలపలేదని, మరి పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, కవిత ఎవరికి ఓటేస్తారని ప్రశ్నించారు.

తరువాయి 2వ పేజీలో...



### పశువుల దాణా మెక్కినోళ్లు

# రైతుల గురించి ఆలోచిస్తారా?

## కుంభమేళాపై లాలూవి అసభ్యకరమైన వ్యాఖ్యలు

**ప్రధాని నరేంద్ర మోదీ విమర్శ - 'పీఎం కిసాన్' నిధుల విడుదల**

**కుంభమేళాను విమర్శించే వారు రాబందులు, పందులు - యూపీ సీఎం యోగి వ్యాఖ్య**

భాగల్పూర్, భోపాల్, ఫిబ్రవరి 24: మహా కుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూ 'అసభ్యకరమైన' వ్యాఖ్యలు చేశారని ప్రధాని మోదీ మండిపడ్డారు. బిహార్‌లో 'ఆటవిక రాజ్యాన్ని' తెచ్చినోళ్లు కుంభమేళా గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని భాగల్పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, లాలూపై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఐక్యతను కుంభమేళా వేడుక నిదర్శనం అని.. ఐరోపా జనాభాకు మించి ప్రయాగ్‌రాజ్‌లో భక్తులు పుణ్యస్నానాలు చేశారని, బిహార్ నుంచీ పెద్ద సంఖ్యలో భక్తులు కుంభమేళాకు వచ్చారన్నారు. అయితే 'ఆటవిక రాజ్యం వాళ్లు' మన సంస్కృతి, వారసత్వాలు.. నమ్మకాలను ద్వేషిస్తారని లాలూ పేరును ప్రస్తావించకుండా విమర్శలు గుప్పించారు.

తరువాయి 2వ పేజీలో...

# మహా విశిష్టం..
# మహాశివరాత్రి



- ఉపవాసం, జాగారంతో భక్తుల పూజలు
- పండుగ రోజు కిక్కిరిసిపోనున్న శివాలయాలు
- లోక కల్యాణం కోసం శివ పార్వతుల కళ్యాణం
- భక్త జన సందోహంగా మారనున్న వేములవాడ

ప్రజా కలం ప్రత్యేకం..

జగిత్యాల ఫిబ్రవరి 24
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

హిందువుల ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి. ఏటా మాఘ బహుళ చతుర్దశిని శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి. ఆవేళ కూడా ప్రార్థనలు చేసినప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది. దీన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. ఉదయానే లేచి తలస్నానం చేసి పూలు ఫలాలతో శివునికి పూజ చేస్తారు. ఆ రోజున ప్రతి దేవాలయమూ కిక్కిరిసి ఉంటుంది. ఇక శివాలయాల సంగతి చెప్పనవసరమే లేదు. ఇసుక వేస్తే రాలనట్టు భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు, భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం, శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి, భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో, చింతనలో గడిపి, రాత్రి జాగారం చేస్తారు.

తరువాయి 2వ పేజీలో...

### ఫోన్ ట్యాపింగ్ కేసును రేవంత్ వదిలినా..

# మేం వదలం

## బీఆర్ఎస్‌తో రేవంత్ కుమ్మక్కు

**సీఎం అసమర్థతను బీజేపీపై రుద్దే యత్నం : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**




హైదరాబాద్, ఫిబ్రవరి 24
(ప్రజాకలం ప్రతినిధి):

బీఆర్ఎసతో కుమ్మక్కై.. సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసును నిర్వీర్యం చేశారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్.. కేంద్రాన్ని బద్‌నాం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు తేడా ఏమీ లేదని.. కేసీఆర్ నుంచి పుణికిపుచ్చుకున్నట్లుగా రేవంత్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డిమాండ్ చేసిన రేవంత్.. సీఎం అయ్యాక బీఆర్ఎసతో కుమ్మక్కై కేసును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ కేసులో అరెస్టయినవాళ్లు బెయిల్ తీసుకుని దర్జాగా బయటకు వస్తుంటే.. రేవంత్ అసమర్థతను బీజేపీపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ట్యాపింగ్ కేసును సీబీఐకి ఇవ్వాలని బీజేపీ హైకోర్టును ఆశ్రయించిందని గుర్తుచేశారు. ఈ కేసును రేవంత్ వదలిపెట్టినా తాము వదలిపెట్టబోమని తేల్చిచెప్పారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని.. దర్యాప్తు ఎలా ముందుకెళ్లదో తాము చూస్తామని ప్రకటించారు. మజ్లిస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీ, దేశ వ్యతిరేక శక్తులతో చీకటి ఒప్పందాలు

తరువాయి 2వ పేజీలో...

# బీఆర్ఎస్ స్కాంలను సీబీఐకిచ్చే దమ్ముందా?

**చీకటి ఒప్పందాలు మీరు చేసుకుని మాపై బురద జల్లుతారా? : సీఎం రేవంత్‌కు సంజయ్ కౌంటర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 24 : సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ- రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్ది పార్టీలో డ్రగ్స్ దొరికిన కేసులను సీబీఐకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కుంభకోణాలపై సీబీఐ విచారణ జరపాలని కోరుతూ లేఖ రాస్తే.. ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి జైల్లో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా, న్యాయస్థానాల ఆదేశాలు లేకుండా.. సొంతంగా విచారణ జరిపే అధికారం సీబీఐకి లేదని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసీ.. సీఎం స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద జల్లడం ఆయన దివాలా కోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేస్, గొర్రెల స్కాంలపై రేవంత్ వ్యాఖ్యలు చూస్తే... ముఖ్యమంత్రిగా ఆయనే ఉన్నారా? లేక మేమున్నామా? అనే సందేహం వస్తోంది. అధికారాన్ని చేతిలో పెట్టుకుని ఎందుకు అరెస్ట్ చేయులేదని కేంద్రాన్ని నిందిస్తుంటే నవ్వొస్తుంది. ట్యాపింగ్ కేసులో నిందితులైన ప్రభాకర్‌రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోతే... కేసీఆర్, కేటీఆర్, హరీశ్ సహా సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్‌రావు సహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10నెలలు జైల్లో ఉంచిన మీరు.. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? పైకి తిడుతున్నట్లుగా నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకున్నది మీరు కాదా? ఒకవైపు మీరు విచారణ చేసన్తా.. మమ్మల్ని అరెస్ట చేయమంటారా?" అని ప్రశ్నించారు.

**ఓటమి భయంతో రేవంత్ అబద్ధాలు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతారని రేవంత్‌కు భయం పట్టుకుందని సంజయ్ అన్నారు. "ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ చేసిన ప్రసంగమంతా అబద్ధాలు, అర్ధ సత్యాలే. కాంగ్రెస్ ఓటమి ఖాయమనే భయం ఆయనలో కనిపిస్తోంది. ఇంటెలిజెన్స్ సహా సర్వే సంస్థలన్నీ బీజేపీ గెలుపు తథ్యమని తేల్చేశాయి. కాంగ్రెస్ 3వ స్థానానికి పడిపోతుందన్న నివేదికలతోనే సీఎం హడావుడిగా ప్రచారం ప్రారంభించారు. చరిత్రలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. రేవంత్ మాత్రం ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్‌ల్లో పాల్గొన్నారు. డబ్బు, అధికారాన్ని ఉపయోగించి.. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు.' అని సంజయ్ ఆరోపించారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి
# ఎదురీత తప్పదా...?

**ఫోన్ లిఫ్ట్ చేయరూ...**

**ఫీజుల్లో రాయితీ ఇవ్వరనే ప్రతికూలతలు...?**

### బీసీ వాదాన్ని తెరపైకి తెచ్చిన సంఘం నేతలు...!

జగిత్యాల ఫిబ్రవరి 24(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :కరీంనగర్, నిజామాబాధ్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది ఉత్కంట రేపుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థులతో పాటు 56 మంది అభ్యర్థులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచి ఎవరికీ వారుగా ప్రచారం ముమ్మరం చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి గత కొంత కాలంగా విద్యా సంస్థలు నడుపుతూ ప్రస్తుతం రాజకీయాల్లో చేరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీలో నిలిచి మూడు రౌండ్లు ఉమ్మడి 4 జిల్లాలు తిరిగివచ్చి ప్రచారంలో ముందున్నారు. అయితే కాలేజీలు, స్కూళ్లలో చదివిన సమయంలో విద్యార్థులకు ఏదైనా అవసరం ఉండి విద్యా సంస్థల అధినేతను కలవాలన్న, ఫోన్ చేసిన లిఫ్ట్ చేయరనే, అలాగే కాలేజీ,స్కూల్ ఫీజుల్లో రాయితీ ఇవ్వరనే ఆరోపణలు భాహాటంగానే వినిపిస్తున్నా యి. ఈ విషయాన్ని పేరెంట్స్,పూర్వ స్టూడెంట్స్ చెప్పడం కంటే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం పట్టభద్రులను అశ్చర్యనికి గురిచేశాయాన్న టాక్ వినిపిస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ, ఇతర ప్రతినిధులు కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం విస్తృత ప్రచారం నిర్వహించినప్పటికీ అభ్యర్థి మైనస్ పాయింట్ల వల్ల పట్టభద్రుల్లో స్పందన కరువైందన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. అయితే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నినాదం ఉపందుకుంటున్న దరిమిలా బీసీ నేత,బీఎస్పీ అభ్యర్థి గెలుపుకు ఆ సంఘం నేతలు సమావేశాలు ఏర్పాటు చేయడమే గాకుండా పట్టభద్రులను కలస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగి మూడు చోట్ల ప్రచారం చేయడం చూస్తుంటే అభ్యర్థికి ఎదురిత తప్పదన్న అభిప్రాయాలూ సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.పోలింగుకు ఇంకా మూడురోజులు మిగిలి ఉండగా పరిస్థితులు ఏమైనా కాంగ్రెస్ అభ్యర్తికి అనుకూలమైతే తప్పా గెలుపుపై ఆశలు సన్నగిల్లినట్లేనన్న అభిప్రాయాలూ వ్యక్తం చేస్తున్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌కు బీజేపీ రక్షణ

మొదటి పేజీ తరువాయి...

పైగా అభ్యర్థిని నిలబెట్టని పార్టీ.. ఎవరికి ఓటు వేయాలో ఎలా చెబుతుందని నిలదీశారు. పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు. పోటీ ఎందుకు చేయడంలేదని, పోటీ చేయని పార్టీకి రాజకీయ పార్టీ అని చెప్పుకొనే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 8 సీట్లలో డిపాజిట్లు కోల్పోతే, అవే సీట్లలో బీజేపీ ఎలా గెలిచిందో ప్రజలకు అర్థం కాదా? అని అన్నారు. పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. పదేళ్లలో వారేం చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయని, దీంతో ఎన్నికల కోడ్ కారణంగా తమకు 8 నుంచి 9 నెలలు మాత్రమే పరిపాలన చేసే అవకాశం వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగుల సమస్య పరిష్కారం కాలేదని, తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన పట్టభద్రులకే ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఉద్యోగాల భర్తీ చేపట్టినట్టు పేర్కొన్నారు. 10 నెలల కాలంలోనే 55,163 ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. కొత్తగా 17వేల మంది టీచర్లను నియమించామని, 35 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 22 వేల మందిని బదిలీ చేశామన్నారు. భార్యాభర్తలు ఒకేచోట పనిచేసే అవకాశం కల్పించామన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు.. ప్రతి నెలా రూ.6500కోట్లు వాయిదాలుగా చెల్లిస్తున్నామని తెలిపారు.

**బీజేపీ జనగణన ఎందుకు చేయలేదు?**

"బీసీ కులగణనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆకాశమంత ఎగిరి దూకుతున్నాడు. తామే బడా బీసీలమని బండి సంజయ్, మోదీ చెబుతున్నారు. అయితే దేశంలో 2021లో బీజేపీ ప్రభుత్వం జనగణన ఎందుకు చేపట్టలేదు?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. వందేళ్లలో బీసీ కులగణన చేయలేదని, తమ ప్రభుత్వ హయాంలో నెలరోజుల్లోనే చేపట్టి ప్రజల ముందు లెక్కలు పెట్టామని అన్నారు. ప్రభుత్వం కులగణన చేపడితే బీజేపీ నేతలు మాత్రం కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కేంద్రం జనగణనతోపాటే కులగణన చేసి.. తాము చేసిన కులగణన లెక్కలు తప్పని తేలిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. మైనారిటీలను బీసీల్లో ఎలా కలుపుతారని బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని, కానీ.. 1960 నుంచే మైనారిటీలు బీసీ రిజర్వేషన్లు పొందుతున్నారని సీఎం తెలిపారు. గుజరాత్‌లో 29 ముస్లిం కులాలు బీసీ రిజర్వేషన్లను అనుభవిస్తున్నాయని, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్‌లోనూ ముస్లింలు బీసీ రిజర్వేషన్ పొందుతున్నారని పేర్కొన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రాలకు నిజనిర్ధారణ కమిటీని పంపిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల నుంచి కొట్లాడుతున్నారని సీఎం తెలిపారు. మందకృష్ణ మాదిగకు ప్రధాని మోదీ ముద్దు పెట్టారు తప్ప..ఎస్సీ వర్గీకరణ లెక్క తేల్చలేదని విమర్శించారు. తాము ఎస్సీ వర్గీకరణకు చట్టం చేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్వే విస్తరణకు అడ్డు పడింది.. అనుమతి ఇవ్వవద్దన్నది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు, రీజినల్ రింగ్ రోడ్డుకు అనుమతులు రాకుండా, నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నదీ ఆయనేనన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురాని దద్దమ్మ కిషన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి ఇద్దరికి(కిషన్‌రెడ్డి, సంజయ్‌కు) మాత్రమే ఉద్యోగాలిచ్చిన బీజేపీకి ఓట్లడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ఆ పార్టీని బండకేసి కొడితే మెట్రో, మూసీ, ట్రిపుల్‌ఆర్ ప్రాజెక్టులు ముందుకు సాగుతాయన్నారు. పట్టభద్రులు బీజేపీని బొంద పెట్టాలని, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

**ఒకటో తేదీనే జీతాలిస్తున్నాం..**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒకటో తేదీనే ఉద్యోగుల వేతనాలు ఇస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, రాష్ట్రంలోని 65ఐటీఐలను రూ.2400కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క రోజైనా సెలవు తీసుకోలేదని, హామీల అమలు కోసం పని చేస్తున్నానని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యోగాలివ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. రేవంత్ అగ్రవర్ణానికి చెందిన వ్యక్తిఅయి ఉండీ.. రిజర్వేషన్ల విషయం లో బీసీలకు మద్దతివ్వడం గొప్పవిషయమన్నారు.

**అప్పుడు ఉప ఎన్నికలు వచ్చాయా?..**బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ అసెంబ్లీకి రారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టరని, కానీ.. ఉప ఎన్నికల్లో మాత్రం తడాఖా చూపిస్తానంటూ ప్రకటనలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. "పదేళ్లలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంటే ఉప ఎన్నికలు వచ్చాయా? ఇప్పుడెందుకు వస్తాయి? అప్పుడున్న స్పీకర్లు, కోర్టులే ఇప్పుడూ ఉన్నాయి కదా!" అని సీఎం అన్నారు. పార్టీలు మారిన తలసాని శ్రీనివాసయాదవ్‌ను, సబితా ఇంద్రారెడ్డిని మంత్రులను చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు ఇక మిగిలింది గతమేనని, భవిష్యత్తు లేదని అన్నారు.

## పశువుల దాణా మెక్కినోళ్లు

# రైతుల గురించి ఆలోచిస్తారా?

మొదటి పేజీ తరువాయి...

ఇలాంటి వారు.. అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని కూడా వ్యతిరేకించారని, దీన్ని బిహార్ ప్రజలూ మరిచిపోలేరని పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు బాధ్యత వహిస్తూ రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామా చేయాలని లాలూ ప్రసాద్ డిమాండ్ చేస్తూ.. "కుంభమేళాతో ఏం ప్రయోజనం? అదో మూరపు తంతు' అని విమర్శించారు. రైతులు బాగుపడాలనే ఉద్దేశం ఆర్జేడీకి లేదని.. పశువుల దాణాను భోంచేసిన వారికి రైతుల ప్రయోజనం గురించి ఆలోచించే తీరిక ఎక్కడుంటుంది? అని మోదీ ప్రశ్నించారు. అప్పట్లో ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి బిహార్‌లో అధికారాన్ని వెలగబెట్టడం ద్వారా ఆ రాష్ట్రాన్ని నాశనం చేశాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమం సందర్భంగా పీఎం-కిసాన్ కింద రైతుల ఖాతాల్లో 19వ విడత పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు మోదీ ప్రకటించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు ఎన్డీయే ప్రభుత్వం ఎంతో చేసిందని.. కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద దేశవ్యాప్తంగా 9.8కోట్ల మంది రైతుల ఖాతాల్లో 19వ విడత పెట్టుబడి సాయం కోసం రూ.22వేల కోట్లు వేశామని ప్రధాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని 40 నిమిషాలు మాట్లాడారు. ప్రసంగం ప్రారంభించే ముందు ఆయన్ను తామరగింజలతో తయారు చేసిన దండతో సన్మానించారు. తామరగింజలు మంచి ఆహారం అని, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో తాను తామరగింజలను దాదాపు రోజూ ఆహారంలో తీసుకుంటానని మోదీ చెప్పారు. బిహార్‌లో తామరగింజల ఉత్పత్తి బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించామని, తామరగింజలకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ ఉందన్నారు.

**క్షమించండి.. అందుకే ఆలస్యంగా వచ్చా**

ప్రధాని మోదీ సోమవారం మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతున్న ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులోనూ పాల్గొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని.. ఆర్థికరంగంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అని ప్రపంచ బ్యాంకు చెప్పిందని ప్రధాని అన్నారు. కాగా ఐరాసలో వాతావరణ మార్పులపై పనిచేసే సంస్థ.. భారత్‌ను సౌరశక్తిలో సూపర్‌పవర్‌గా పేర్కొందని చెప్పారు. కాగా ఈ కార్యక్రమానికి 15- 20నిమిషాలు ఆలస్యంగా వచ్చినందుకు సదస్సులోని ప్రతినిధులను మోదీ క్షమాపణలు కోరారు. మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం టెన్త్, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని.. ఆ పరీక్షలు ప్రారంభమయ్యే సమయం, తాను సదస్సుకు రాజ్‌భవన్ నుంచి బయలుదేరే సమయం ఒకటేకావడంతో తాను ఆలోచించానన్నారు. తాను నిర్ణీత సమయానికే బయలుదేరితే.. భద్రత దృష్ట్యా ఏర్పాటుచేసే గ్రీన్ కారిడార్‌తో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉండేదన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు వెళ్లాక తాను బయలుదేరానన్నారు.

# కదంతొక్కిన కలం కార్మికులు

### సమాచార భవన్ ఎదుట నిరసన

### కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర నాయకులు

### రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శనలు,కలెక్టర్లకు వినతి పత్రాలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజాకలం ప్రతినిధి):** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. సమాచార భవనం తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించిన అనంతరం ఆయా జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేశారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆయా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాల వద్ద జర్నలిస్టుల నిరసన కార్యక్రమాలు నిర్వహించి ఆవేధనను వ్యక్తం చేశారు. జిల్లా నాయకులు ఆయా జిల్లాల కలెక్టర్లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) వద్ద జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లు పాలించిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు.తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచినా తమ సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు తీర్పు సాకుతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం,కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.గత ప్రభుత్వ మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా చిన్న చూపు చూస్తుందని మండిపడ్డారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు, కొత్త అక్రెడిటేషన్ కార్డులు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎంపానెల్మెంట్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని, హెల్త్ కార్డులు లేకపోవడంతో వైద్య సదుపాయాలు అందడం లేదన్నారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఐదు వందల మంది జర్నలిస్టులు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య భీమా పథకం, పెన్షన్ స్కీం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులు సమస్యల పరిష్కారం కోసం సమాచార పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్ కు వినతి పత్రం అందించారు. అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ఎస్. హరీష్ ను కలిసి వినతి పత్రం సమర్పించి సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఎస్ కే సలీమా, కార్యవర్గ సభ్యులు కె. పాండురంగారావు, పి.నాగవాణి, మణిమాల,నాయకులు యఱ్రమిల్లి రామారావు, శ్రీనివాస్ గౌడ్,రవికుమార్, సీహెచ్ రంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మహా విశిష్టం.. మహాశివరాత్రి

మొదటి పేజీ తరువాయి...

శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం. భక్తులు ఆ రోజున పరమేశ్వరుని ఆరాధించడమే కాకుండా ఏ తప్పులూ చేయకూడదని, అబద్ధాలు చెప్పకూడదని విశ్వసిస్తారు. ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయనివారు కూడా మహా శివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాపాత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. గుణనిధి కథ ఇందుకు సాక్ష్యం. శివుని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక. అందుకే "భక్తవశంకర" అన్నారు. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన గుణనిధికి ఏ ఆచారాలూ పట్టవు. దుర్గుణాలన్నీ అలవరచుకుంటాడు. అన్ని విధాలుగా పతనమైన అతను మహా శివరాత్రి నాడు కావాలని కాకున్నా, అన్నం దొరక్క ఉపవాసం ఉంటాడు. ప్రసాదం దొరుకుతుందనే ఆశతో దేవాలయానికి వెళ్తాడు. చీకటిలో కనిపించక అవసరం కోసం దీపం వెలిగిస్తాడు. జాగారంలో తూగుతున్న భక్తుల అలికిడికి భయపడి పారిపోబోయి అనుకోకుండా శివ సన్నిధిలో ప్రాణాలు విడుస్తాడు. ఆవిధంగా ముక్తి పొందుతాడు. అదీ సంగతి. శివరాత్రి మహత్యం అంతటిది.

**శివరాత్రి జాగరణ, ఉపవాసం ఎంత మహిమాన్వితమైనవో తెలుసా...**

శివరాత్రి హిందువులకు ఎంతో ప్రత్యేకమైన దినం. ఆ రోజు ప్రతి శివాలయంలో శివోహం అనే మాటలతో భక్తి పారవశ్యంలో మునిగిపోతారు జనులందరూ. ప్రతి చోటా శివాభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం, పురాణాల పారాయణ, పురాణ శ్రవణం.. మొదలైనవి అన్నీ చాలా వైభవంగా జరుగుతాయి. నిరాడంబరుడు అయిన శివుడు శివరాత్రి ఎంతో గొప్పగా పూజలు అందుకుంటాడు. ఇకపోతే శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణకు చాలా ప్రాముఖ్యత ఉంది. శివరాత్రి రోజు చేసే ఉపవాసం, జాగరణలు ఎంత శక్తివంతమైనవో తెలిపే ఒక పురాణ కథ ఉంది. దాని గురించి తెలుసుకుంటే..

**శివరాత్రికి ఉపవాసం ఉంటున్నారా..**

మహాశివరాత్రి హిందూ మతంలో ప్రసిద్ధ పర్వదినం. ఈ రోజున చాలామంది ఆ పరమశివుడుని ఆరాధిస్తూ ఉపవాసం పాటిస్తారు. మహాశివరాత్రి నాడు ఉదయాన్నే స్నానం చేసి ఉపవాసం సంకల్పించుకుంటారు. తరువాత మరుసటి రోజు సూర్యోదయం తరువాత ఉపవాసం విరమిస్తారు. ఇలా ఉపవాసం ఉండటం వల్ల కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందని, తమ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా ఆ పరమేశ్వరుడు అండగా ఉంటాడని అంటారు. అయితే శివరాత్రి రోజు ఉపవాసం ఉండాలని అనుకునే వారు కొన్ని విషయాలు తప్పనిసరిగా దృష్టిలో ఉంచుకోవాలి. మహాశివరాత్రి అంటే చాలామందికి ఆ పరమేశ్వరుడు ఎంతో సంతోషంగా విషాన్ని కూడా ఆనందంగా తాగిన విషయమే గుర్తుకు వస్తుంది. దీనికి తగినట్టు శివరాత్రి రోజుశివుడికి అభిషేకాలు జరుగుతాయి. శివుడు సేవించిన విషం నుండి ఆయన శరీరానికి ఓదార్పు లభించడానికేఆయనకు అభికేకాలు చేస్తుంటారు. ఇకపోతే ఈ రోజు ఉపవాసం ఉండటం చాలా మంది చేస్తారు.

**మహాశివరాత్రి ఉపవాసం నియమాలు..**

మహాశివరాత్రి నాడు ఉపవాసం ఉంటే ఆ రోజు మధ్యాహ్నం నిద్రపోకూడదు. ఉపవాసం ఉన్న రోజు స్వామిని ఆరాధిస్తూ, స్మరిస్తూ ఉండాలి. మహాశివరాత్రి రోజున పొరపాటున కూడా శివలింగానికి సమర్పించిన నైవేద్యాలను స్వీకరించకూడదట. మహాశివరాత్రి రోజు ఉపవాసం ఉండేవారు అలసత్వం చూపకూడదు. పేరుకు ఉపవాసం అని చెప్పి ఇతర ఆహారాలను తీసుకోకూడదు. కేవలం పండ్లు, పాలు తప్ప వేరే ఏ ఆహారాలు ఉపవాసంలో తీసుకోకూడదు. మహాశివరాత్రి ఉపవాసం ఉండేవారు తప్పనిసరిగా శివుడికి రుద్రాభిషేకం లేదా జలాభిషేకం చేయాలి. దీనివల్ల ఉపవాస ఫలితం పెరుగుతుంది. శివరాత్రి రోజు శివనామ జపం, శివ ఆరాధన తప్పనిసరిగా చేస్తే జీవితంలో ఎలాంటి సమస్యలు అయినా తొలగుతాయి. ఉపవాస సమయంలో తృణధాన్యాలు, ఉప్పు, తరిగిన కూరలు, నూనె.. మొదలైన వాటిని నిషేధించడం మంచిది. శివరాత్రి రోజు పొరపాటున కూడా ఇంట్లోకి మాంసం లేదా మద్యం తీసుకురాకూడదు. ఇంట్లో ఎవరైనా నాస్తికులు ఉండి ఇవన్నీ కావాలని అనుకుంటే వారిని బయటకు వెళ్లి వారికి ఇష్టం వచ్చినట్టు ఉండమని చెప్పాలి. సంపూర్ణ ఉపవాసం కాకుండా ఒక్కపొద్దు ఉండేవారు ఆహారంలో ఉల్లి, వెల్లుల్లిని నిషేధించాలి. పూర్తిగా సాత్వికాహారం తీసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఇతరులను దూషించడం, నిందించడం, ఇతరులతో కఠినంగా మాట్లాడటం, అబద్ధాలు చెప్పడం వంటివి చేయకూడదు. మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి. మనసును దేవుడి మీదనే లగ్నం చేయాలి. పై నియమాలు అన్నీ పాటిస్తే ఉపవాస ఫలితం దక్కుతుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసును రేవంత్ వదిలినా.. మేం వదలం

మొదటి పేజీ తరువాయి...

చేసుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. "మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఒకదాంట్లోనే పోటీచేస్తున్న మీరు.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటైందంటున్నారు.. మరి మిగతా రెండింటిలో ఎవరు ఎవరితో కుమ్మక్కైన్నట్లు..?" అని రేవంత్‌ను నిలదీశారు. రేవంత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటమి భయం పట్టుకుందని.. ఆయన ఎవరిని విమర్శించారో, ఎందుకు విమర్శించారో అర్థం కాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్ఆర్ఆర్, టెక్స్‌టైల్ పార్క్ తెచ్చింది నేనే..**

మూసీ ప్రక్షాళనకు కేంద్రం అనుమతి ఎందుకని సీఎంను ప్రశ్నించారు. ఆ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని కానీ, పేదల ఇళ్లు కూల్చివేయవద్దన్నదే తమ విధానమని తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డును, రేవంత్ సీఎం కాకముందే తాను మంజూరు చేయించానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కానీ, ఆ ప్రాజెక్టును తానే అడ్డుకుంటున్నానని రేవంత్ ఆరోపణలు చేయడం దారుణమని మండిపడ్డారు. టెక్స్‌టైల్ పార్కు, రీజినల్ రింగ్‌రోడ్డును తెచ్చింది తానేనని కిషన్‌రెడ్డి చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని.. అది బరాబర్ తప్పేనని అన్నారు. మతాన్ని తీసుకువచ్చి బీసీల్లో కలపడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రేవంత్‌లా తాను పార్టీలు మారలేదని.. కోర్టులు, జైళ్లు, పార్టీలు, నాయకుల చుట్టూ తిరగలేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. నమ్మిన సిద్ధాంతం కోసం, పనిచేస్తున్న తనను విమర్శించే హక్కు రేవంత్‌కు లేదన్నారు. సోనియాను దెయ్యమన్న రేవంత్.. ఆ తర్వాత దేవత అంటూ ఆమె కాళ్లు పట్టుకున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి ఎవరో తిడితే, ఆదరబాదరగా ప్రచారానికి వెళ్లి తనపై, బండి సంజయ్‌పై రేవంత్ విరుచుకుపడ్డారని విమర్శించారు. 14 నెలల్లో తెలంగాణ స్వర్గమైనట్లు మాట్లాడుతున్నారని.. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా..? అని కిషన్‌రెడ్డి నిలదీశారు.

**ఫీజులు, ఉద్యోగుల బకాయిలు చెల్లించండి..**

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛన్‌దారులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డికి సోమవారం లేఖ రాశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.7,500 కోట్లకుపైగా పేరుకుపోయాయని.. డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు సంబంధించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి ఉన్నాయని చెప్పారు. గత ఏడాది 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయితే నేటికీ ఒక్కరికి కూడా చిల్లిగవ్వ ఇవ్వకపోవడం దారుణమన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున

## ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

**- ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల ఫిబ్రవరి 24(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): ఈనెల 27న జరిగే మెదక్ – నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు



ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాటు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టు సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



మెట్ పల్లి: (ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం) శివ మార్కండేయ ఆలయ పునర్నిర్మాణ పనుల కోసం మెట్ పల్లికి చెందిన ప్రముఖ వ్యాపారి బొప్ప రాతి లక్ష్మణ్ వారిద్దరి కుమారులు బొప్పరాతి లక్ష్మణ్ తల్లిదండ్రులు దివంగత బొప్పరాతి నర్సి మలహరి దివంగత సర్వజాయి జ్ఞాపకార్థంగా మార్కండేయ దేవాలయ గర్భగుడి విగ్రహాల కోసం, గ్రానైట్ కోసం ఆరు లక్షల ముప్పై అయిదు వేల రూపాయలు విరాళంగా అందించారు. శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకోవడం పట్ల కమిటీ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ శివ భక్త మార్కండేయ ఆలయ నిర్మాణ పనుల కోసం ఉత్సాహంగా ఆరు లక్షల 35 రూపాయలు విరాళం ఇచ్చిన భూపతి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్,అన్నం నాగరాజు, బేతు భాస్కర్, నడికట్ల సత్యనారాయణ, వాసాల నరేష్, గురుడు హన్మాండ్లు, వద్దేపల్లి చిన్న చిన్నయ్య, రాంపల్లి శ్యామ్ మరియు అడేపు రమణ, పసునూరి వివేకానంద్,గాజంగి శ్రీనివాస్, రాంపల్లి వరంధాము, కుడిక్యాల గంగాధర్, గురుడు రాంప్రసాద్,వంగరి ద్విజేంద్రనాథ్,బేతు దుర్గాప్రసాద్, ద్యావనపల్లి మణి, గుండేటి కన్నయ్య,ద్యావనపల్లి శ్యామ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో కంటి వైద్యుని నియమించాలి





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యుడు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తక్షణమే వైద్యుని నియమించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముజాహిద్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత ప్రజలకు కంటి సమస్యలపై చికిత్స అందించే ప్రత్యేక వైద్యుడు లేకపోవడం వల్ల నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యుడు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమని,సాధారణ ప్రజానికానికి, ముఖ్యంగా పేద ప్రజలకు తీవ్రమైన సమస్యగా మారిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆసుపత్రిలో కంటి వైద్యుడిని నియమించాలని ఆయన అన్నారు. కంటి సంబంధిత చికిత్స కోసం నిజామాబాద్, జగిత్యాల. కరీంనగర్ వంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన బాధ్యులకు సన్మానం

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం) పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గీతా కార్మిక సహకార సంఘం నూతన అధ్యక్షులుగా పూదారి సుధాకర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా చర్లపెల్లి రాజేశ్వర్ గౌడ్ లు ఎన్నికైన సందర్భంగా వారిని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెన శంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ ముఖ్య సంఘ నాయకులు ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, సాదుల్లా అంజయ్య, జిందం ప్రతాప్, బాస నరసింహారావు, నాగరాజు, గంగోని సురేషు, ముంజె సత్యనారాయణ, నందకిషోర్,శ్రీనివాస్, వజిత్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## కొత్త అక్రిడేషన్ లు జారీ చేయాలి

**జిల్లా కలెక్టర్ కు తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకుల వినతి**



జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్లాల జైపాల్ ఆరోపించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో బాగంగా జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం జైపాల్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలన్నారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయకుండా రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వన్ని జైపాల్ కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని,అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలన్నారు. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యల ను పరిష్కరించేలా మీరు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాకు రాజలింగం, కోశాధికారి మేన్నేని శ్రీనివా సరావు, ఆముద లింగారెడ్డి,వేముల కృష్ణ కుమార్, రేణిగుంట శ్రీనివాస్, ఉత్తం మహేశ్, ముల్క రాజేశం, మాణిక్యం గంగాధర్,ఓల్లాల రాజశేఖర్,బొల్లం అజయ్ కుమార్, చింతలపల్లి సతీశ్, అబ్బాడి సోమేశ్వర్, జాగర్ల మనోజ్ కుమార్, కుర్మ రమేశ్,అట్లా నగేశ్, పల్లె లక్ష్మి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సదరం మరింత సులభతరం

**21 రకాల కేటాగిరీలను చేర్చిన కేంద్రం - వచ్చే నెల నుంచి ధరఖాస్తులు చేసుకునే అవకాశం**

జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి):

సదరం సేవలు మరింత సులభం కానున్నాయి. మీ సేవ కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకొని వేచిచూసే భాధలు దూరం కానున్నాయి. స్వయంగా దివ్యాంగులే ధరఖాస్తు చేసుకునేలా కేంద్రం కొత్తగా యూనిక్ డిసెబిలిటీ ఐ.డీ (యూడీఐడీ) పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పోర్టల్ లో సదరం సర్టిఫికేట్ లేనివారు కొత్తగా ధరఖాస్తు చేసుకోవచ్చు. సమగ్ర వివరాలతో పాటు ఫాస్ పోర్ట్ సైజ్ పోటో, సంతకం ఆధార్ లేదా మరేదైనా గుర్తింపు కార్డును అప్ లోడ్ చేయాల్సి వస్తుంది. అనంతరం సదరం శిబిరం జరిగే స్థలాన్ని ఎంపిక చేసుకొని అప్లికేషన్ సబ్మిట్ చేస్తే సరిపోతుంది. ఆ ధరఖాస్తును అధికారులు పరిశీలించి సదరం క్యాంపునకు ఎప్పుడు హాజరు కావాలనే వివరాలను ధరఖాస్తుదారుని ముబైల్ ఫోన్ కు పంపుతారు. శిబిరంలో సంబంధిత వైద్య నిపుణులు మెడికల్ రిపోర్టులను పరిశీలించి వైకల్యాన్ని నిర్ధారిస్తారు కాగా ధరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే అవకాశం కూడా పోర్టల్ లో ఉంది. అయితే పోర్టల్ ను సిద్దం చేసిన ప్రభుత్వం ప్రస్తుతం ట్రయల్ నిర్వహిస్తోంది.

**స్మార్ట్ గా సదరం సర్టిఫికేట్ :** సదరం సర్టిఫికేట్లు ఇప్పటివరకు ఎ4 పేపర్ లో జారీ అయ్యేవి. ఇకమీదట స్మార్ట్ కార్డు రూపంలో ఇవ్వనున్నారు. కార్డుపై ఐ.డి నెంబర్ లతో పాటు లబ్దిదారుని పోటో, పేరు, వైకల్య రకం, వైకల్య శాతం వివరాలు ఉంటాయి. స్మార్ట్ కార్డును పోస్ట్ ద్వారా ఇంటికే పంపుతారు. ఇప్పటికే సదరం సర్టిఫికేట్ ఉన్న వారికి కూడా స్మార్ట్ కార్డులను జారీ చేస్తున్నారు.

**పెరిగిన సేవలు:** ఇప్పటి వరకు మీ సేవ కేంద్రాల్లో సదరం స్లాట్ నమోదు చేసుకునేందుకు కేవలం ఐదు రకాల కేటగిరీల వారికే అవకాశం ఉండేది. ఇప్పుడు కేంద్రం కొత్తగా రూపొందించిన యూడీఐడీ పోర్టల్ లో మొత్తం 21 రకాల కేటగిరీలను చేర్చింది. ఇందులో ప్రధానంగా తలసేమియా, ఆటిజం, యాసిడ్ భాదితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు.

**దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు :**

దివ్యాంగులకు వైకల్య శాతం తెలియజేసేందుకు జారీచేస్తున్న సదరం దృవపత్రాల స్థానంలో కొత్తగా యూడీఐడీ (యూనిక్ డిసెబిలిటీ కార్డు) జారీ చేయనున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఇవి అందుబాటులో ఉండగా మన రాష్ట్రంలో మార్చి



నెల నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఇప్పటికే ఈ కార్డులను కొందరు పొందుతుండగా ఇక నుంచి సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులందరికీ అందజేయనున్నారు. వైకల్య శాతం ఆధారంగా నిర్ధారిత రంగుల్లో జారీచేస్తారు. ఒక్కసారి వస్తే పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటి వరకు ఇస్తున్న సదరం దృవపత్రాలు ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే పని చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లో వీటిని పరిగణలోకి తీసుకోవడం లేదు. రైళ్లు, బస్సుల్లో రాయితీతో పాటు దివ్యాంగులకు సంబంధించి అన్ని సౌకర్యాలు పొందచ్చు.

**డిజిటల్ సంతకాలు :** దివ్యాంగులు ఎప్పటిలాగే జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాల్సి ఉంటుంది. ఇందుకోసం మీ–సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. గతంలో మాదిరిగానే పరీక్షల అనంతరం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేస్తారు. దివ్యాంగుల పూర్తి సమాచారం వైకల్య శాతం వైద్యుల లాగిన్ కు చేరుతుంది. ఒకసారి వివరాలు అన్ని సరిగా ఉన్నాయో లేదో అని సరిచూసుకొని అప్లోడ్ కొట్టగానే కార్డు మంజూరవుతుంది. కార్డును జారీచేసే వారి సంతకం డిజిటల్ లో ఉంటుంది. ఇవి నేరుగా పోస్ట్ ద్వారా వస్తాయి. ఒకసారి వైకల్య శాతం నమోదు చేస్తే వాటిని పెంచడం తగ్గించడం ఉండదు. దాని ప్రకారమే ప్రభుత్వం ఫించన్ ను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో చేస్తారు. పొరపాట్లకు ఆస్కారం ఉండదు. ఈ విషయమై జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ అధికారి, జగిత్యాల యం.రఘువరన్ గారు మాట్లాడుతూ దీనిపై పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. శాశ్వత ప్రాతి పదికన జారీ చేసే యూడీఐడీ కార్డు దేశం మొత్తం పనిచేస్తుందని వెల్లడించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**-అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**- ప్రతి జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి**

**-టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్**

పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు,కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ



విఫలమైందని,ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు.

రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని,ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. అర్హత ఉన్న చిన్న,మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికి ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు. రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్,నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా,సబ్బు సతీష్,చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్,సల్ఫాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిల తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### జాతరకు ముస్తాబవుతున్న

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం



రుద్రంగి, పిబ్రవరి 24, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అడవిలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం జాతరకు ముస్తాబవుతుంది. ఈ నెల 26న స్వామి వారి కళ్యాణం, 27న జాతర అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ చెర్మెన్ పుట్కపు రాజిరెడ్డి తెలిపారు. ఇట్టి జాతరను విజయవంతం చేయాలని, ఆలయ అభివృద్దికి ధన, వస్తు రూపేణ సహకరించాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ సహకారంతో ఆలయ అభివృద్ది మరింత జరుగుతుందని ఆలయ కమిటి సభ్యుడు ఇప్ప మహేష్ అన్నారు. ఈ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆలయం పక్కన బుగ్గ ఏర్పడి అందులో నుండి నీటికి ఎంత కటువు వచ్చిన నిరంతరం నీరు ఉబికి వస్తుంది. ఆ నీటిని చల్లుకుంటే ఎంతటి కష్టాలైన తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు.

## వైభవంగా ఓదెల మల్లన్న కళ్యాణ మహోత్సవం



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తన కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికలతో ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. మల్లన్న స్వామి దయతో పెద్దపల్లి ప్రాంత ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్,చీకట్ల మొండయ్య,వై రెడ్డి రజనికాంత్,ఆకుల మహేందర్,నాగపూరి రావి,బోడగుంట శంకర్,చొప్పరి రాజయ్య,అంకం రవేశ్,అజ్జు,రాకేష్,కుమార స్వామి,దేవేందర్,వీరయ్య,గోపతి సాది,చింతం కుమార స్వామి,పచ్చిమాట్ల శ్రీనివాస్,నర్సింగంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గైనకాలజిస్ట్ పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

పెద్దపల్లి,ఫిబ్రవరి 24: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి ఫిబ్రవరి 25న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గైనకాలజిస్ట్ పోస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు,జిరాక్స్ ప్రతులు ఒక సెట్‌తో హాజరు కావాలని సూపరింటెండెంట్ తెలిపారు. ఇంటర్వ్యూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఇతర వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డ్రైవర్ల సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటం

**- భోపాల్‌లో ఆల్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమ్మేళనం**



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

డ్రైవర్ల సమస్యలపై పోరాటం చేయడానికి ఆల్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇండియా నడుం బిగించింది. భోపాల్‌లో జరిగిన డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో అసోసియేషన్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ప్రసాద్ జీ,ప్రకాష్ కుమార్ సింగ్ డ్రైవర్ల హక్కుల కోసం జాతీయ స్థాయిలో పోరాడతామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుండవేని స్వామి మాట్లాడుతూ తెలంగాణలో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి,డ్రైవర్ల సమస్యలు,అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. డ్రైవర్లందరూ ఐక్యంగా ఉండి,వారి హక్కుల సాధనకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని దేశంలోని వివిధ రాష్ట్రాల డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్ష,కార్యదర్శులు పాల్గోన్నారు.

ప్రజాకలం

మంగళవారం, ఫిబ్రవరి 25, 2025

# ఇండియానే ఊపేస్తున్న చావా...

ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు. శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది.ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు. ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు.ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసినవాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు.దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహారాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్థిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది.లక్షల మంది సైన్యంతో మొఘలులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది. అఖండ భారతమంతటికీ విస్తరించింది.శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు కూడా వెన్ను చూపకుండా.. శంభాజీ మహరాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘలుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్. అయినప్పటికీ.. మొఘల్ సైన్యాలు నాసిక్ నుంచి చొరబడి తమ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కుట్ర పన్నాయి.ఔరంగజేబు సేనలు ఐదేళ్ల పాటు ఎన్ని దొంగ యుద్ధాలు చేసినా.. శంభాజీ నాయకత్వంలో మరాఠా యోధులు వాటన్నింటినిటి తిప్పికొట్టారు. తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ నుంచి నేర్చుకున్న గెరిల్లా వ్యూహాలతో.. మొగలాయిలకు చుక్కలు చూపించారు.1689లో.. కొంకణ్ ప్రాంతంలోని సంగమేశ్వర్ దగ్గర ఓ గ్రామంలో.. శంభాజీ తన కమాండర్లతో రహస్యంగా సమావేశమయ్యారు. ఆయన బావమరిది అయిన గాణోజీ షిర్కే.. అత్యంత హేయమైన ద్రోహానికి ఒడిగట్టాడు.ఈ రహస్య సమావేశానికి సంబంధించిన సమాచారం.. కొన్నిరోజుల ముందుగానే.. మొఘులులకు అందించాడు. వారితో చేతులు కలిపి.. పథకం ప్రకారం శంభాజీపై పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో.. శంభాజీ మహారాజ్‌ని, అతని సలహాదారుడు కవికలశ్‌ని బందీలుగా పట్టుకున్నారు. ఇస్లాం మతం స్వీకరిస్తే.. ప్రాణాలతో వదిలేస్తానన్నాడు ఔరంగజేబు. ఎన్ని చిత్రహింసలు పెట్టినా.. హిందువుగానే జీవిస్తాను.. హిందువుగానే మరణిస్తానన్నాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. హిందూ ధర్మం అనంతంగా ప్రవహిస్తూనే ఉంటుందని.. తాము మరణించినా సత్యం, ధర్మం జయిస్తామని నినదించి.. అమరులయ్యారు.శంభాజీ మహారాజ్ పాలనలో.. మొఘల్ దళాలు మరాఠా సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశాయ్. కానీ.. బీజాపూర్, గోల్కొండ తప్ప.. ఇతర ప్రాంతాల్ని స్వాధీనం చేసుకోలేకపోయాయ్. మొఘల్ పాలకులు చివరి క్షణం దాకా.. దక్కన్‌ని స్వాధీనం చేసుకోలేకపోయారు. ఔరంగజేబు మరణం తర్వాత.. మొఘల్ సామ్రాజ్యం నిరంతరం క్షీణించింది. కానీ.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణం తర్వాత కూడా.. మరాఠా సామ్రాజ్యం కొనసాగిందంటే.. మరాఠా యోధుల బలమేంటో అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి.. ఛావా సినిమాతో.. శంభాజీ మహారాజ్ పరాక్రమం గురించి మళ్లీ చర్చ జరుగుతోంది. ఈ సినిమాపై.. అంతటా ప్రశంసల జల్లు కురుస్తోంది. హిందూ రాజ్య స్థాపనే లక్ష్యంగా.. తన పోరాటం సాగించిన ఛత్రపతి శివాజీ మహారాజ్.. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తే.. ఆయన వారసుడిగా.. దాదాపు తొమ్మిదేళ్ల పాటు అదే పోరాటాన్ని కొనసాగించి.. హిందూ ధర్మ రక్షణకు తన జీవితాన్ని అర్పించాడు.ఛత్రపతి శంభాజీ మహారాజ్. అందుకే.. ఛావా సినిమాకు ఇండియా ఇంతలా కనెక్ట్ అయింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ గొప్పతనాన్ని.. గుండెలకు హత్తుకుంటోంది.

## కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



మంగపేట ఫిబ్రవరి 24 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలో బోరు నర్సాపూర్ గొరారం వాగు ఒడ్డున స్వయంబుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయ విగ్రహ దాత అయిన మంగపేట మాజీ సర్పంచ్ కీర్తి శేషులు జవంగుల చంద్రశేఖర్ వారి కుమారులు జవంగుల రవీంద్ర నాగ సరిత దంపతులు ఆలయ నిర్మాణానికి తమ వంతుగా 5 వేల రూపాయలు విరాళంగా సహాయం చేశారు అడిగిన వెంటనే విగ్రహం దాత రూపంలో సహాయం చేసిన చంద్రశేఖర్ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అమ్మవారి దీవెనలతో పాటు కృప కటాక్షాలు ఉంటాయని ఇంకా ఎవ్వరైనా దాతలు ఉంటే ఆలయ నిర్మాణానికి సహాయం చేయగలరు అని ఆలయ అర్చకులు మానుపెల్లి వేణు భక్తులను కోరారు.



# 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్

## ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు

**బల్క్ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం - ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి):

ఈ నెల 27న జరిగే మెదక్ –నిజామాబాదు – కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్ లను పంపిణీ చేయాలి**

**- ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ**



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

శాసనమండలి ఎన్నికల పోలింగ్ మన పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని,ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 36 పోలింగ్ కేంద్రాలు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని,శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు.ఫిబ్రవరి 26న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు.అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు,ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు.పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని,పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని,దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని,100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి,జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని,ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు.పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్,పాన్ కార్డు ఆధార్ కార్డు,పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్,యూడి ఐడి,హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు.పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని,గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీజ్ చేయాలని,బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని,ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు,12 గంటలకు,2 గంటలకు,పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని,సెక్టర్ అధికారులు ఈ బాధ్యతను తీసుకోవాలని అన్నారు.సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని,3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు.చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని,ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని,విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అదనపు కలెక్టర్ డి.వేణు,ఏఆర్ఓలు గంగయ్య,నరేష్,తావాని ల్దార్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు హిందుత్వ ఆచరణదే

**- హిందువులంతా ప్రతీరోజు ఆలయాలకు వెళ్ళాలి**

**- మాతృశక్తి జిల్లా సంయోజక్ తారాబాయి**



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భవిష్యత్తు హిందుత్వ ఆచరణదేనని,ప్రతీ హిందువులో ఆధ్యాత్మిక శక్తి చాలా అవసరమని, నిత్యం దేవాలయానికి వెళ్ళడం ద్వారా ఆ శక్తిని పొందడానికి అవకాశాలు ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం మాతృశక్తి జిల్లా సంయోజక్ ఠాకూర్ తారాబాయి అన్నారు.ఈనెల 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సోమవారం బిల్వాష్టకం అభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా తారాబాయి మాట్లాడుతూ పిల్లలకు హిందూ దేవీదేవతల చరిత్రలను,వారి విశిష్టతలను వివరించే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.చిన్ననాటి నుండే పిల్లల్లో ఆధ్యాత్మిక భావనలు పెంచడం ద్వారా,వారిలో క్రమశిక్షణ, అనుశాసనం అలవడుతాయిని, క్రమబద్ధమైన జీవన విధానం ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.గడిచిన కొద్దికాలంగా హిందుత్వ అనుకరణపట్ల విశ్వవ్యాప్తంగా ఆధరణ వస్తోందన్న ఆమె భవిశ్యత్ అంతా హిందుత్వ ఆచరణ కానుందనే విశ్వాసాన్ని తారాబాయి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రఖండ సంయోజక్ మూల కవిత,సహసంయోజక్ రంగు వాణి,సత్సంగ్ ప్రముఖ్ వేద,శ్రీవాణి,శ్రీదేవి,జ్యోతి,పాఠశాల ఉపాధ్యాయురాలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సుప్రీం కోర్టు తీర్పు మేరకు మాదిగలకు రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పావయ్య పిలుపునిచ్చారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగల వర్గీకరణకు 9 శాతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మద్దతుగా ఉన్నామని తెలిపారు. మాదిగలకు 11శాతం రిజర్వేషన్ రావాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి పరిగణంలోకి తీసుకొని చట్టపరంగా న్యాయం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు.కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో పట్టభద్రులు గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఇరుగురాల సంతోష్,అరికిల్ల లక్ష్మణ్,తదితులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- సర్వేయర్లకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలో ని సర్వేయర్ల కు నూతనంగా 8ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని,వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు,సర్వేయర్లు అనిల్,సునీల్, నరేష్,శ్రీనివాస్,కృష్ణప్రియ,రాధిక,రాజశేఖర్,చారి,రఘుపతి,సాయి చరణ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెజీషియన్స్ డే వేడుకలలో 'రాజా'కు సన్మానం..




గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజా కలం ప్రతినిధి) ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆత్మీయంగా సన్మానించారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ (సీనియర్) జయంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న గోదావరిఖనికి చెందిన సీనియర్ మెజీషియన్ మేజిక్ రాజాను ఈ వేడుకలలో అతిథులు, సభ్యుల చేతుల మీదుగా పూలమాలలు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏ.దశరథం, జే. శ్రీనివాస్ రెడ్డి, మార్త రవి, కే.ఆనంద్, ఆర్.నారాయణ, అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం కళ్యాణ్, పీ.జయకర్, సభ్యులు జీ.రాజశేఖర్, బీ.వినయ్ లాజరస్, డీ.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
మంగళవారం, ఫిబ్రవరి 25, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి


# వేములవాడ కు తరలి వెళ్ళిన నగర పాలక సంస్థ కార్మిక సిబ్బంది..



గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజా కలం ప్రతినిధి)

మహా శివరాత్రి సందర్భంగా వేములవాడ దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకోవడానికి వెళ్లిన రామగుండం నగర పాలకసంస్థ పారిశుద్ధ్య సిబ్బంది. జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సోమవారం తరలివెళ్లారు. పారిశుద్ధ్య పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్ రెడ్డి, 25 మంది సిబ్బందితో పాటు ఒక ట్రాక్టర్ కూడా బయలు దేరి వెళ్ళింది. ఈ నెల 28 వ తేదీ వరకు వేముల వాడ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో పారిశుద్ధ్య విధులు నిర్వహించనున్నారు.

# నేడు మండల విశ్వబ్రాహ్మణ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం



ఎండపల్లి, ఫిబ్రవరి 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం రౌండ్ టేబుల్ సమావేశాన్ని మంగళవారం రాజారాంపల్లి లో నిర్వహిస్తున్నట్లు ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి మడుప మనోహర్ కలసి ఒక్క ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు చేతి వృత్తులు పై ఆధారపడి ఇప్పటికీ అదే వృత్తియే పరమావధిగా జీవనం సాగిస్తూ సమస్యల సుడిగుండం లో కొట్టు మిట్టాడు తున్న విశ్వబ్రాహ్మణుల కుల అనాది ఔన్నత్యాన్ని, అల నాటి ఆచార, వ్యవహారాల పై వివరించి విశ్వకర్మల జీవితాల్లో వెలుగు నింపేందుకు దశ, దిశ, మార్గ నిర్దేశం చేసేందుకు ఈ వేదిక ముఖ్య లక్ష్యమని పనులు కరువై జీవితం బరువై దినదినంగా అనగారి పోతున్న విశ్వకర్మల జీవితాల దుర్భర స్థితిగతుల పై నూతన మార్గాల నవీకరణల వైపుకు మళ్లించే దిశగా పలు అంశాల పై కూలంకష చర్చకు రౌండ్ టేబుల్ సమావేశం వేదిక కానుందని సీపెల్లి శంకర్, మడుప మనోహర్ ఇరువురు కలిసి తీసుకున్న నిర్ణయం అని అన్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణుల కు ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందని. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీపెల్లి శంకర్, మడుప మనోహర్ తెలిపారు.

# ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

## ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి - పీఓలు, ఏపీఓ, ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి):

మెదక్ –నిజామాబాద్ –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి మెదక్ –నిజామాబాద్ –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూపరిండెంట్ ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి సభ్యత్వ సంతకాల సేకరణ..

## - ఆథరైజేషన్ ఇచ్చి ఆర్థిక తోడ్పాటును అందించండి
## - జిడికె 2వ ఇంక్లైన్ లో కార్మికుల తో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్



గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ ఇంక్లైన్ లో ఏఐటియుసి సభ్యత్వ సంతకాల సేకరణలో భాగంగా సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పాల్గొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏఐటియుసి కి మెంబర్ షిప్ కోసం కార్మిక వర్గం సంతకాలు చేసి ఆర్థిక తోడ్పాటును అందించాలని ఆయన సోమవారం కార్మికుల ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, బ్రాంచి కోశాధికారి ఎస్ వెంకట్ రెడ్డి, పిట్ సెక్రటరీ పొన్నాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులపై చట్టం..



గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజాకలం ప్రతినిధి)

ఆర్జీ.1 జియం కార్యాలయం లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, మహిళా ఉద్యోగులకు సుటబుల్ జాబ్ ఇవ్వటం పై సోమవారం జిఎం కార్యాలయం సమావేశం హాలు నందు సదస్సును నిర్వహించారు. ఇట్టి సదస్సులో ఆర్జీ.1 లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో పనిచేసే మహిళా ఉద్యోగులు, మహిళా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, 2013 అనేది భారతదేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టం అని పేర్కొన్నారు. ఈ చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చిందనీ. లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జారీచేసిన మార్గదర్శకాలను ఈ శాసనం పాటిస్తుందనీ. చట్టాల ద్వారా కార్యాలయంలో మహిళల లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించి లైంగిక వేధింపులను నివారించడం, ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టడం ఇందులో భాగం అని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమానతలను ఉల్లంఘిస్తుంది అని తెలిపారు. కార్యాలయాలలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేసిన యడల తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారుల సంఘం ప్రసిడెంట్ మల్లేశం, ఏజీ.ఎం ఐఇడి ఆంజనేయులు, ఎఐటియుసి ప్రతినిది పద్మ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి, గౌరవ కమిటీ సభ్యులు లా ఆఫీసర్ అఫ్రీన్ సుల్తానా, సింగరేణి స్కూల్ తెలుగు పండిట్ శశికళ, అన్ని గనులు, డిపార్ట్మెంట్ మహిళా ఉద్యోగులు, సంక్షేమాధికారులు తదితరులు పాల్గోన్నారు.

# గోదావరి లో భక్తుల పుణ్య స్నానాల కు కెమికల్, మురికి నీళ్ళే గతా?

## - శివరాత్రి పండుగ ఏర్పాట్లు పట్టించుకోని ప్రభుత్వం, నగర పాలక సంస్థ అధికారులు
## - కనీసం సింగరేణి సంస్థ అయిన పట్టించుకోవాలి : - మద్దెల దినేష్
## - నది ఒడ్డున ఉన్న శివుని భారీ విగ్రహానికి రంగులు వేయాలని డిమాండ్



గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజా కలం ప్రతినిధి)

శివరాత్రి పండుగ సందర్భంగా గోదావరి నది లో పుణ్య స్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు కెమికల్, మురికి నీరే గతా అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సోమవారం ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారుల ను ప్రశ్నించారు. ఈ నెల 26 న జరిగే శివరాత్రి పండుగ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పుణ్య స్నానాలు చేసేందుకు వస్తారని, వారు స్నానాలు చేసేందుకు నదిలో నీరు లేదని, పూర్తిగా ఎండిపోయి ఉందని, భక్తుల సౌకర్యార్థం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. కనీసం షవర్స్ కూడా ఇంత వరకు ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నది ఒడ్డున ఉన్న శివుని భారీ విగ్రహానికి రంగులు వేసి సుందరంగా తీర్చి దిద్దడం లో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆయన ఆరోపించారు, వెంటనే అట్టి విగ్రహానికి రంగులు వేసి గోదావరి తీరాన ఉన్న చెత్త చెదారాన్ని తొలగించి భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. వాస్తవానికి ప్రజలకు ఉపాయోగపడే పనులు ఏనాడు కూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పనిచేయలేదు, అధికారులకు ప్రజల పట్ల శ్రద్ధ ఉండదు కేవలం కమిషన్, పర్సెంటిజిలకు అల్వాటు పడి అవినీతి మత్తులో తూలడం లోనే సమయం సరిపోవడం లేదు అని ఆయన ఆరోపించారు. కావున కనీసం సింగరేణి యాజమాన్యం అయినా ఆలోచన చేసి గోదావరికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అయిన కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజల పక్షాన దినేష్ కోరడం జరిగిందన్నారు.

# జిడికె వన్, 2అండ్2ఏ రోడ్డు క్లీనింగ్ కార్మికుల కు ఆటంకాలు కల్పించొద్దు

## - సి.ఎస్.పి. వన్ లో ఔట్ సోర్సింగ్ కార్మికుల సంఖ్య పెంచాలి
## - కాంట్రాక్టు కార్మికులకు రక్షణ పరికరాలు, పని ముట్లు ఇవ్వాలి
## - కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్

గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్, టూ, టూఏ రోడ్లను క్లీనింగ్ చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ను ఆటంకం లేకుండా, వారిని యథాతథంగా కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ యాజమాన్యాన్ని ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టూ ఇంక్లైన్ జోన్ వద్ద ఆయన రోడ్డు క్లీనింగ్ కార్మికుల ను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ.. టూ ఇంక్లైన్ జోన్ పరిధిలో పని చేస్తున్న వారి లొకేషన్ లు మారుస్తామని అధికారులు పేర్కొనడం సరైంది కాదని ఆయన అన్నారు. ఇట్టి జోన్ లో దాదాపు 25 మంది కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా కలిసి మెలిసి యాజమాన్యం కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జోన్ లో సజావుగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ను లొకేషన్ లు మార్చడం వల్ల కార్మికులు ఇబ్బందులకు గురి అవుతారని పేర్కొన్నారు, కనుక యాజమాన్యం సిబ్బంది నీ యథాతథంగా కొనసాగించాలని, వచ్చిన అభిప్రాయాన్ని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సిఎస్పి వన్ లో ప్రతి షిఫ్ట్ లో నలుగురు కాంట్రాక్టు కార్మికులు పని చేసే చోట ముగ్గురు తో పని చేయించడం వల్ల ఉన్న వారి పై



పని భారం పడుతుందని, అనుకున్న స్థాయిలో విధినిర్వహణ జరగడం లేదని ఆయన అన్నారు, కనుక యాజమాన్యం కార్మికుల సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సెక్టార్ వన్ లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పని ముట్లు, రక్షణ పరికరాలు యాజమాన్యం ఇవ్వడం లేదని, దీని వల్ల కార్మికులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు, కనుక కాంట్రాక్టు కార్మికులకు పని ముట్లు ఇవ్వడం తో పాటు రక్షణ పరికరాలు అందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు కోట వెంకన్న, నాయకులు అంజయ్య, మల్లేష్, సువర్ణ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# "ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి"

## - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల ఫిబ్రవరి 24 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి):

ఈనెల 24 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "ఫైనాన్షియల్ లిటరసీ – ఉమెన్స్ ప్రాస్పారిటి (ఆర్థిక అక్షరాస్యత – మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహించనున్న నేపథ్యంలో ఈరోజు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధు సూదన్ తో కలిసి కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని, రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలను నివారించడానికి మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

# తడి పొడి చెత్త పై అవగాహన

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం) మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ గారు 10 వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని తెలిపారు. పదవ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని ఇంట్లో నుండి వచ్చే తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేసి పట్టణంలోని నాటిన మొక్కలకు వేయడం జరుగుతుందని అన్నారు. ఇంట్లో నుంచి వచ్చే పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం పరిశుభ్రత స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, పురపాలిక ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైంది ప్రజలందరూ మెట్పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుద్ధ్య పనులను ఫీడ్ బ్యాక్ అనగా మీ మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయం తెలియ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరసయ్య పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## వేములవాడ జాతర సేవలకు మెట్పల్లి పారిశుధ్య సిబ్బంది

### - మున్సిపల్ కమిషనర్ టి మోహన్



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)26 న మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహించటానికి మెట్పల్లి మున్సిపల్ నుండి పారిశుద్ధ్య సిబ్బంది వెళ్లడం జరిగిందని కమిషనర్ మోహన్ వెల్లడించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వేములవాడ దేవస్థానం పరిధిలో కేటాయించబడిన రోడ్లను పారిశుధ్ధ్య పనులు నిర్వహించడానికి మెట్పల్లి నుండి పారిశుద్ధ సిబ్బందిని పంపడం జరుగుతుందని, అక్కడ సమర్థవంతంగా పారిశుధ్ధ్య పనులు నిర్వహించి రావాలని కమిషనర్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### బుగ్గారంలో సాంబ శివ నాగేశ్వరాలయంలో

## రుద్రాభిషేకం - రుద్ర హెూమం



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 24: జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని సాంబుని గుట్టకు గల సంతాన సాఫల్య శ్రీ సాంబ శివ నాగేశ్వర ఆలయంలో "మహా శివ రాత్రి జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ మసర్థి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రారంభం అయ్యాయి. శివ దీక్షా స్వాములు, భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ నెల 25 మంగళ వారం ఉదయం మాతలచే కుంకుమ పూజ, గీతా హావన యజ్ఞం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించ నున్నామని ఆలయ కమిటి చైర్మన్ మసర్థి రాజిరెడ్డి తెలిపారు. అలాగే ఈ నెల 26 బుధ వారం ఉదయం మహా రుద్రాభి షేకం, మహా శివరాత్రి జాతర, సాయంత్రం గోధూళి సుము హూర్తమున శివ పార్వతుల కళ్యాణం ఘనంగా, అంగ రంగ వైభవంగా నిర్వహించబడునని ఆయన సూచించారు. ఈ నెల 27 గురువారం మధ్యాహ్నం 12-05 గంటలకు నుండి రథోత్సవం ఘనంగా నిర్వహించ బడునని ఆయన పేర్కొన్నారు. భక్తులు, శివ దీక్షా పరులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నేతలు అధిక సంఖ్యలో పాల్గొని మహా శివ రాత్రి జాతర ఉత్సవాలను ఘనంగా విజయ వంతం చేయాలని ఆయన కోరారు.


## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### - రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
### - కేసు నమోదు చేసిన ఎస్సై ఆర్ ఉమాసాగర్



ఎండపల్లి, ఫిబ్రవరి 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని రాజారాంపల్లి వద్ద ముర్మూర్ గ్రామం నుంచి రాజారాంపల్లి కి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను సోమవారం రోజున రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ ఆర్ ఉమాసాగర్, ఆర్ ఐ రాజేశ్వరి, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, టాస్కోర్స్ అధికారులు తెలిపారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నట్లు ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.

## పల్లెపాడు దామోదర్ ను పరామర్శించిన చల్లా



హనుమకొండ ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తల్లిబంగరమ్మ శనివారం మరణించగా నేడు హన్మకొండలోని వారి నివాసంలో కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బంగరమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,గురిజపల్లి ప్రకాష్ రావు,లేతాకుల సంజీవ రెడ్డి,చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,పోలీస్ ధర్మారావు,పుంద్రు జైపాల్ రెడ్డి,అంకతి నాగేశ్వర్ రావు, సుంకరి శివ,దుబాసి నవీన్ తదితరులు ఉన్నారు.

# క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

### - వంటకాలతో అతిథులను అబ్బురపరిచిన విద్యార్థులు



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 24:(ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,క్రీసెంట్ పాఠశాలల అధినేత శ్రీ సయ్యద్ వజహతుల్ల అయాజ్,సీఈవో సయ్యద్ తాహ బిలాల్,ఎండి జమీరుద్దీన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం లీడ్ గ్రూప్ తో అనుసంధానమైన ప్రతి తరగతి గదిలో ఎల్ ఈడీ టీవీతో డిజిటల్ విద్య విధానం అమలు చేస్తామని ప్రకటించారు. దీని వల్ల ప్రతి పిల్లవాడు నేర్చుకొనే విద్యా విధానంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో పిల్లలు,పెద్దలు అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని, దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని,మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త వడాలని,అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇటువంటి తిను బండారాలకు పిల్లలు దూరంగా ఉండాలని సూచించారు. దీనిలోని భాగంగానే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించాలని క్రీసెంట్ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలకి చిన్ననాటి నుండి చరవాణి పట్ల ఆకర్షితులు అయ్యేలా పెంచుతున్నారని,అలాంటి వాటిని తగ్గించాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో వంటలు చేసే నైపుణ్యానికి డిమాండ్ పెరిగిందని,ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా రాణించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు రకరకాల వంటకాలు స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు.

అందులో రకరకాల స్వీట్స్, మొక్కజొన్న గారెలు,రాగి జావ,చికెన్ బిర్యానీ,హల్వా,మొలకలు,చపాతీలు, పూరీలు,ఉగాది వచ్చడి,హరీన్,మొక్కజొన్న గుడాలు, నువ్వులు,పల్లీలు,పేలాలతో తయారుచేసిన లడ్డులు తదితర 110 రకాల వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు వీటిని స్వీకరించి తమ బాల్యపు అనుభూతులను నెమర వేసుకొని చిన్నారులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,జిల్లా నాయకులు మునీర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజన వేనా సదయ్య,పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్,మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి,ఎం సి మెంబర్స్,పింగిలి మల్లారెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ నజీర్,వైస్ ప్రిన్సిపల్ జాఫర్, జర్నలిస్ట్ ఫర్జానా,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### - 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న పేదలు స్వయం సహాయక సంఘాలలో చేరాలి
### - రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జ్ కమిషనర్ జె. అరుణ శ్రీ



గోదావరిఖని, ఫిబ్రవరి 24: (ప్రజా కలం ప్రతినిధి)

పద్దెనిమిది నుండి ఆరవై సంవత్సరాల లోపు ఉన్న పేద మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ పేర్కొన్నారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని మహిళా స్వశక్తి భవన్ లో సోమవారం నిర్వహించిన రామగుండం పట్టణ మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్వశక్తి మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు స్త్రీ నిధి, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా స్వశక్తి పథకం ద్వారా ఎక్కువ మంది స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ లక్ష్య%శీ% పెంచిన నేపథ్యంలో అర్హత ఉన్న స్వశక్తి మహిళలు రుణం పొంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల్లో, వార్డు సమాఖ్యల్లో నిర్ణీత కాల వ్యవధిలో నాయకత్వ మార్పిడి జరగాలని అన్నారు. బ్యాంకర్ల సహకారంతో వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి రుణాల పంపిణీ వెంటనే జరిగేలా చూడాలని తెలిపారు. రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందన పై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ , స్త్రీ నిధి మేనేజర్ రాజారావు, మెప్మా టి ఎం సి మౌనిక, రామగుండం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్, కమ్యూనిటి ఆర్గానైజర్లు ఊర్మిళ, వార్డు సమాఖ్య ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బూడిద ఓవర్ లోడ్ లారీలపై విజిలెన్స్ కొరడా

### - భారీగా వాహనాల పట్టివేత జరిమానాల విధింపు



పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో వెళుతున్న బూడిద లారీల వల్ల రోడ్లపై వెలుతున్న ఇతర వాహనదారులు,రహదారికి ఇరువైపుల ఉన్న నివాసులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. దీనిపై ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుళ్లడంతో నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న వాహనాలపై విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టి పెద్దపల్లి జిల్లా నుంచి తరలి వెళుతున్న ఓవర్ లోడ్ బూడిద లారీలపై సోమవారం విజిలెన్స్ అధికారులు కొరడా ఝుళిపించారు. రెండు రోజులుగా చేపట్టిన తనిఖీల్లో దాదాపు 35 లారీలను పట్టుకుని జరిమాన విధించినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి పి.రంగారావు తెలిపారు. బూడిద రవాణా విషయాల్లో వాహనదారులు ఓవర్ లోడ్‌తో పాటు ఫిట్ నెస్ లేని వాహనం సైతం నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. లారీలకు వెనుకవైపు ఎలాంటి నంబర్లు లేకుండానే చాలా లారీలను నడిపిస్తున్నారని తెలిపారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఈ వాహనాలను పట్టుకున్న తర్వాత అందులో చాలామంది డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేవని తేలుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు నడుపుతున్న వారిపై జరిమానాలను విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో అధికారులు ఈ సురేష్ కుమార్,ఎం ప్రవీణ్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# దాతృత్వ గుణం అలవర్చుకోవాలి

### మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు



వాజేడు ఫిబ్రవరి 24( ప్రజా కలం)సమాజంలో ప్రతి వ్యక్తి దాతృత్వ గుణాన్ని అలవర్చుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోని అరుణాచలం పురం ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు బోధ బోయిన సుబ్బయ్య గారి ఆరవ వర్ధంతి కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొన్నారు. సుబ్బయ్య కుమారుడైన పరమేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. తన తండ్రి స్మారకార్థం పాఠశాల విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసి సుబ్బయ్య గారి జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సమాజంలో నీ వ్యక్తులు పరమేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల సిఆర్పిలు ఉపాధ్యాయులు పోరికా స్వరూప్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ, మడకం భీమయ్య ఉపాధ్యాయులు కౌసల్య, చంద్ర లీల మంగ ఈశ్వరి లు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి గెలిపించుకోవాలని పట్టభద్రులు నిర్ణయించుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ అన్నారు. ప్రతి ఓటరుని కలిసి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నా మని, వారు తిరుగులేని మెజారిటీతోని విజయదుందుబీ మ్రోగించనున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ చేజిక్కుంచుకుంటుందని నరేందర్ రెడ్డి పేరును ప్రకటించినాడే గెలుపు ఖాయం అయిందని అన్నారు. సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ నాయకత్వంలో జిల్లాలో జోరుగా ప్రచారం సాగిస్తుందని ప్రచారంలో ముందున్నామని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని మూడు నియోజకవర్గంలో పెద్ద మెజార్టీ రానుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి దేశం గర్వపడుతుందని నరేందర్ రెడ్డిని గెలుపును ఎవరు ఆపలేరని వేరే పార్టీల అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేస్తామని బాపూజీ అన్నారు.

## పేరూరు,ధర్మవరం గ్రామాలలో నార్కోటిక్ స్నిఫర్ డాగ్ టీం తో తనిఖీలు



మంగపేట ఫిబ్రవరి 24 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఎటునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆదేశానుసారం వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో పేరూరు ఎస్ఐ జి.కృష్ణప్రసాద్ పోలీసు సిబ్బంది సిఆర్పిఎఫ్ తో కలిసి పేరూరు,ధర్మవరం గ్రామాలలోని అన్ని కిరాణా షాపులు,పరిసరాలు చత్తీస్గడ్ నుంచి వచ్చే వెళ్లే వాహనాలను నార్కోటిక్ స్నిఫర్ డాగ్ టీం తో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు మండలంలో ఎవరైనా గంజాయి గుట్కా లు గుడుంబా బెల్లం అమ్మిన సేవించిన కఠిన చర్యలు తప్పవు అని మండల ప్రజలను హెచ్చరించారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం) కోరుట్ల నియోజకవర్గము మెట్ పల్లి మండలం చింతలపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు సోమవారం గ్రామంలో స్వామి అమ్మవారలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు రాజోజి భూమయ్య, పసుల కృష్ణప్రసాద్, డబ్బా రాజేష్ , మహిపాల్ యాదవ్ ,అంజన్న తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు దాతృత్వ గుణం అలవర్చుకోవాలి

### - ఏంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు



మంగపేట ఫిబ్రవరి 24 (ప్రజా కలం ప్రతినిధి) సమాజంలో ప్రతి వ్యక్తి దాతృత్వ గుణాన్ని అలవర్చుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోని అరుణాచలం పురం ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు బోధ బోయిన సుబ్బయ్య ఆరవ వర్ధంతి కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొన్నారు. సుబ్బయ్య కుమారుడైన పరమేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. తన తండ్రి స్మారకార్థం పాఠశాల విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసి సుబ్బయ్య జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సమాజంలోనీ వ్యక్తులు పరమేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల సిఆర్పిలు ఉపాధ్యాయులు పోరికా స్వరూప్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ, మడకం భీమయ్య ఉపాధ్యాయులు కౌసల్య, చంద్ర లీల మంగ ఈశ్వరి లు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం) కోరుట్ల నియోజకవర్గము మెట్ పల్లి మండలం చింతలపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు సోమవారం గ్రామంలో స్వామి అమ్మవారలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు రాజోజి భూమయ్య, పసుల కృష్ణప్రసాద్, డబ్బా రాజేష్ , మహిపాల్ యాదవ్ ,అంజన్న తదితరులు ఉన్నారు.



# యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలి

## టీ పార్క్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





(నందిగామ ఫిబ్రవరి 24 ప్రజాకలం ప్రతినిధి)

యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని ఉమ్మడి చేగూర్ గ్రామానికి చెందిన మొగిలిగిద్ద సురేష్ గౌడ్, అన్నారం నర్సిమ,నూతనంగా ఏర్పాటు చేసిన టీ పార్క్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని టీ పార్క్ యాజమాన్యం సాదరంగా ఆహ్వానించి సన్మానించగా ఎమ్మెల్సీ టీ పార్కును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ టీ పార్క్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ స్వయం ఉపాధి ద్వారా వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెంది ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేసి వ్యాపారాన్ని మరింతగా విస్తృతం చేయాలని,వ్యాపారంలో ఓపిక, స్వచ్ఛత ద్వారా వ్యాపార రంగంలో రాణిస్తామని టీ పార్క్ యాజమాన్యానికి శుభాకాంక్షల ద్వారా సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చైర్మన్ విట్టల్,పిఎసిఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ లు గోవింద్ అశోక్ జెట్ట కుమార్,రాజు, నాయకులు,సాములయ్య, మంచనపల్లి శ్రీనివాస్ గౌడ్,నర్సపగూడ భూపాల్,రమేష్, జాలగూడెం శ్రీశైలం,వీర్లపల్లి పాండు,కూతురు బుచ్చయ్య, బండ నర్సింలు,జెట్ట కుమార్ బండి రమేష్, జెట్ట మహేందర్,బండ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకకు ఏటిఏ మహిళ కమిటీ వారికి 20,000 విరాళం ఇచ్చిన

# ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక.... ఫిబ్రవరి... 24,

ప్రపంచ మహిళా దినోత్సవం వేడుక సందర్భంగా ఎటపాక



మండలంలోని (ఏటి ఏ) ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళా కమిటీ వారు సోమవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఎటపాక విద్యాశాఖ కార్యాలయంలో ది. 8/ 3/ 2025 ఉదయం 10 గంటలకు చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మహిళా కమిటీ కోరడమైనది. అనంతరం ఈ కార్యక్రమానికి తన వంతు సాయంగా జమాల్ ఖాన్ 20వేల రూపాయలు నగుదును ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళా కమిటీ వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటి ఏ సంఘం టీచర్స్. పి. తులసి, జి లక్ష్మి, ఎస్ విజయ కుమారి, టి .రజిని బి శారద, పి దేవి, ఎస్ విజయ, పి శ్రీను, ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే 2 ఎకరాల స్థలాన్ని పరిశీలించిన గొంగడి వెంకటరామిరెడ్డి



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 24:

అల్లూరి జిల్లా ఎటపాక మండలం శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే 2 ఎకరాల స్థలాన్ని శ్రీ అష్టలక్ష్మి యాగం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని శ్రీ అష్టలక్ష్మి యాగ కమిటీ వారు దగ్గరుండి 2ఎకరాల స్థలాన్ని ప్రోక్లైనర్ ద్వారా జామాయిల్ మోట్లను తొలగించి శుభ్రపరచడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ, మార్చి రెండవ తేదీన శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే స్థలములో 108 జంటలతో, నాగలితో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, నక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డి ఈ పంచాయతీరాజ్ ) గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకుడు ) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, ముదునూరి జగన్నాథ రాజ్, రాజేంద్రప్రసాద్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రుద్రేశ్వరుని కళ్యాణోత్సవానికి భక్తజనం తరలిరావాలి..

## - వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ



హనుమకొండ ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి

రుద్రేశ్వరుని కళ్యాణోత్సవానికి భక్తజనం తరలిరావాలని వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ పిలుపునిచ్చారు. హనుమకొండ లోని వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రారంభానికి మంగళవారం రోజున మంగళదాయకమని ఆయన సూచించారు. 26న మహాశివరాత్రి ఉత్సవాలు అతి వైభవంగా జరుగుతాయని అయంబీటెలిపారు. ఉదయం 3- 30 నిమిషాలకు సుప్రభాత సేవ, ఉదయం 4 గంటలకు సామూహిక రుద్రాభిషేకం,నిత్య విధి హోవనము, సాయంత్రం 6:45 నిమిషములకు శ్రీ రుద్రేశ్వరి,రుద్రేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. 27వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, స్వామివారికి రుద్రాభిషేకం, నాగవెల్లి జరుగుతుందన్నారు. 28 శుక్రవారం న ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, రుద్రాభిషేకం, అన్న పూజ జరుగుతుందన్నారు. 01-03-25శనివారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, గణపతి పూజ, మహాన్యాన పూర్వక రుద్రాభిషేకములు, చందనోత్సవం,ఆకు పూజ, పూర్ణాహుతి,మహా పుష్పార్చనలు సాయంత్రం 4గంటలకు పండిత సత్కారము,మహాదీశ్వర వచనం,తీర్ధ ప్రసాద వినియోగములు,భజనలు జరుగుతాయని తెలిపారు.ఈ ఉత్సవాల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రహ్మోత్సవాలను ప్రారంభం చేస్తారని ఆయన తెలిపారు.శివరాత్రి రోజున జాగరణకు ఉపక్రమించిన భక్తజనానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాను సారం భక్తులకు పండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శివుని కళ్యాణం రోజే జన్మదిన వేడుకలు జరుగుతాయని ఆయన తెలిపారు. స్వామివారికి వాసన లేని పుష్పాలంకరణనే ప్రీతికరమని భక్తులు అలాంటి పుష్పాలతోనే పూజలు నిర్వహిస్తే మంచిదని ఆయన పేర్కొన్నారు.ఆలయ కార్య నిర్వహణ అనిల్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం కోసం చలవ పందిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 3 క్యూ లైన్ లను సద్వినియోగం చేసుకొని స్వామివారిని దర్శించుకుని కృపార్థులు కావాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో చల్లేటి కృష్ణమాచారి సీనియర్ అసిస్టెంట్ మధుకర్ గట్టు మహేష్ బాబు పూజారి పండుగ పానుగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# పిన్నకిల్ 2K25 గ్రాండ్ స్టేట్-లెవల్ కామర్స్, మేనేజ్‌మెంట్ మీట్



హనుమకొండ ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి


పిన్నకిల్ 2K25, రాష్ట్ర స్థాయి కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ విద్యార్థుల సమావేశం,వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలోని కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ద్వారా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది,తెలంగాణ వ్యాప్తంగా వివిధ డిగ్రీ కళాశాలల నుండి 461 మంది పాల్గొనేవారు ఈ పోటీకి నమోదు చేసుకున్నారు.నిర్వాహకులు 60,000 మొత్తం నగదు బహుమతిని ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రొఫెసర్ రాజేందర్ కంట్రోల్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ కాకతీయ యూనివర్సిటీ మరియు ప్రొఫెసర్ అమరవేణి ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రారంభించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం అధ్యక్షత వహించారు. తన అధ్యక్ష ప్రసంగంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను ఎత్తిచూపారు, “ఆధునిక ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి, విద్యార్థులు బాగా సన్నద్ధంగా ఉండాలి. ఇ-సమ్మిట్ విద్యావేత్తలకు మించి ఆచరణాత్మక బహిర్గతం అందించడంలో మా నిబద్ధతకు నిదర్శనం.” CBM అధ్యాపకులు మరియు విద్యార్థులు చేసిన కృషిని కూడా ఆయన అభినందించారు.”పిన్నకిల్ 2K25 విద్యావేత్తలకు మరియు కార్పొరేట్ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది.ఇటువంటి కార్యక్రమాలు నిర్వాహక ప్రతిభను పెంపొందిస్తాయి మరియు పరిశ్రమ మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేస్తాయని విద్యార్థులు తరగతి గది అభ్యాసానికి మించి AI మరియు డేటా సైన్స్ వంటి కొత్త సాంకేతికతలను అన్వేషించాలి” అని ప్రొఫెసర్ అమరవేణి చెప్పారు.ప్రొఫెసర్ రాజేందర్,వాణిజ్యం మరియు వ్యాపార నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు,పరిశ్రమలు మరియు ఆర్థిక మార్కెట్లపై సాంకేతికత మరియు ప్రపంచీకరణ ప్రభావాన్ని మారుతున్న ధోరణులతో విద్యార్థులు నైపుణ్యాలని పెంచుకోవాలని “నిబద్ధత,అంకితభావం మరియు అభిరుచి విజయానికి కీలకం.స్థిరత్వం మరియు నైతిక బాధ్యత అన్ని వ్యాపార పద్ధతులలో ప్రధానమైనవి సృజనాత్మక స్పర్శను జోడిస్తూ,ప్రొఫెసర్ కృష్ణమాచారి పిన్నకిల్ 2K25 పై కవితాత్మక సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజి రెడ్డి,డాక్టర్ ఎస్. మహేంద్ర కుమార్,డాక్టర్ పి. సుగుణాకర్ రెడ్డి,వాణిజ్యం మరియు వ్యాపార నిర్వహణ విభాగం అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మండలంలోని రోడ్లన్నీ గుంతలమయం

## - నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు, పాలకులు
## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 24(ప్రజాకలం ప్రతినిధి )

సంవత్సరాలు గడుస్తున్న రోడ్లన్నీ అద్వానంగా మారి నిత్యం ప్రమాదాలు జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే సొంత మండలంని అభివృద్ధి చేయలేకపోతున్నారని నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంతనోళ్ల దయాకర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రోడ్డు అధ్వానంగా గుంతలమయంగా ఉన్నాయని సోమవారం ప్రజాపాలన కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో రోడ్లు గుంతలమయమై కాంక్రీట్ తేలడంతో ద్విచక్ర వాహన దారులు మరియు పాదాచార్లు ప్రతినిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. పులిమామిడి గ్రామం నుండి లింగంపల్లి,ఎల్లా కొండ,గుల్లగూడ, గంగ్యాడ, ముబారక్ పూర్ గ్రామాల రోడ్లు పూర అధ్వానంగా తయారై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. అలాగే పూలపల్లి నారెగూడ, గంగ్యాడ, ఎల్లకొండ ఆర్ అండ్ బి రోడ్లు పూర గుంతలమయం కావడంతో ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.నవాబుపేట్ నుండి చిట్టి



గిద్ద గ్రామం, చిట్టిగిద్ద నుంచి చిట్టిగిద్ద వరకు కంకర తెలి దుమ్ము దోలితో మండల కేంద్రానికి రావడానికి నిత్యం మండల ప్రజలు అవస్థలు పడుతున్నరని స్థానిక ఎమ్మెల్యేకు ఎన్ని సార్లు వివరించిన సొంత మండలాన్ని అభివృద్ధిలో పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు.ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని అభివృద్ధికి సహకరించి సమస్యను పరిష్కరించాలని కోరమని అన్నారు. లేదంటే మండలంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంతనోళ్ల శేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కార్యనిర్వాహన అధ్యక్షులు వడ్ల పురుషోత్తం చారి, ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే భవిష్యత్తుకు బంగారు బాటలు


## - ఉన్నత ఆలోచనలే కార్యాచరణకు ప్రధానం
## - నిర్దిష్టమైన లక్ష్యం ఉన్నత శిఖరాల అధిరోహనకి ప్రాముఖ్యం
## - స్వచ్ఛంద సంస్థల సేవలు హర్షణీయం
## - ఎంఈఓ రాజులు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరావు, అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ హరి బాబులి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 24: విద్యార్థులు ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగాలని, అందుకు క్రమశిక్షణతో చదువుతూ నిర్దిష్టమైన లక్ష్యం ఎంచుకుని కృషి చేయాలని ఎంఈఓ రాజులు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరావు, అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ హరి బాబు అన్నారు. ఎటపాక మండలం గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రీస్తు కళా నాట్య మండలి హెూలీ స్పిరిట్ వ్యవస్థాపక అధ్యక్షులు జాన్సన్, కార్యదర్శి రవి, సీనియర్ సభ్యులు రోజ్ కాంత్, శివకుమార్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నెల్లిపాక, సీతాపురం, గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలు, నల్లకుంట ఆశ్రమ పాఠశాల నుంచి పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజులు, వైస్ ఎంపీపీ



దొంతు మంగేశ్వరరావు, హరిబాబు, గౌరి దేవిపేట పీహెచ్ సీ వైద్యాధికారులు దేవీ నాగ్, శ్రీదేవి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకట రామారావు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజుల్లో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహణ కనుమరుగు అవుతున్నాయి అన్నాయి. ఇటువంటి రోజుల్లో హెూలీ స్పిరిట్ సంస్థ ద్వారా కార్యక్రమాలు చేయడం హర్షణీయం అన్నారు. గత నలభై ఏళ్లుగా సంస్థ అందించిన సేవా కార్యక్రమాలు కొనియాడారు. గొప్ప వ్యక్తుల స్పూర్తి తో నేటి యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గుర్తు చేశారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలు అందిపుచుకోవాలన్నారు. క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి హెూలీ స్పిరిట్ వ్యవస్థాపక సభ్యుడు శ్రీనివాసరావు నాన్న గారు కృపాభిక్షం జ్ఞాపకార్థంగా బహుమతి ప్రకటించారు, పాటల పోటీలకు వసంతాల శివకుమార్ తమ్ముడు రవి కుమార్ జ్ఞాపకార్థంగా బహుమతి ప్రకటించారు, వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన వారికి అరోరా నర్సింగ్ స్కూల్ చైర్మన్ హరిబాబు బహుమతి ప్రకటించారు, డిబేట్ పోటీలో విజేతలకు దారా రవి తండ్రి ముత్యాలు, అన్నయ్య రామ కృష్ణ జ్ఞాపకార్థంగా బహుమతి ప్రకటించారు. ఆ బహుమతులను ఆయా విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు విశిష్ట అతిథుల చేతులు మీదుగా అందజేశారు. అనంతరం అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ హరి బాబు ఆధ్వర్యంలో అతిథుల చేతులు మీదుగా క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెూలీ స్పిరిట్ సభ్యులు ప్రకాష్, సుభాషిణి, సుస్మిత, నాగ జ్యోతి, ఊహిత, రమేష్, మాదార్, ప్రవీణ్ , సందీప్, అరుణ్, శ్యామ్, జేబి శ్రీరాయ్, సాత్విక్, నాగార్జున్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర బహూకరణ వేడుకకు హాజరై దీవించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



ఖమ్మం ఫిబ్రవరి 24( ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని మేడా విజయ్ కుమార్ ( జాన్ వెస్లీ ), సుధా( కేజియా ) దంపతుల పిల్లలు సాగరిక, రిషి పాల్ ల నూతన వస్త్ర బహుకరణ, పంచ కట్టు వేడుకను సోమవారం నగరంలోని సారిగమ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ హాజరై.. వారిని ఆశీర్వదించారు. అందరూ బాగుండాలని.. అంతా మంచి జరగాలని.. మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పీఏ మృతికి

# భూక్యా సురేష్ నాయక్ సంతాపం

పాలేరు ఫిబ్రవరి 24( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీ ఏ) శ్రీనివాస్, గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి ఘణనివాలులు అర్పించారు.ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి :అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

## - ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, ఫిబ్రవరి24( ప్రజా కలం న్యూస్)

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో కార్యాలయాలు ఏర్పాటు చేసిన వివిధ శాఖలు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల నివేదికను మంగళవారం సాయంత్రం లోగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన షేక్ అసీఫ్, తన కుమారుడు షేక్ సూరజ్ ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో చేర్పించి అనారోగ్య కారణంగా ఒక రోజులోనే ఇంటికి తిరిగి తీసుకొని వచ్చామని, కళాశాల వారు ఒక్క రోజుకు 15,500 ఫీజు కట్ చేసుకున్నారని, తనకు తన డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇంటర్మీడియేట్ జిల్లా అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మధిర ప్రాంతానికి చెందిన కాటారపు జయరాజు తన కుమార్తె ఇంటర్ చదువుతుందని జనన ధృవీకరణ పత్రం కోసం రెండు నెలల నుంచి తిరుగుతున్నానని, తన కుమార్తెకి త్వరగా బర్త్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కొర్సా ప్రభాకర్ తాము 1985 నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్నామని, 2022 లో తమకు మూడు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఆర్వోఎఫ్ఆర్ సర్వే వచ్చిందని, పట్టాదారు పాసు పుస్తకం మాత్రం ఒక ఎకరం 6 గుంటలకు మాత్రమే వచ్చిందని, మిగిలిన రెండు ఎకరాల మూడు గంటల భూమికి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ పెనుబల్లికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

ప్రజాకలం ప్రతినిధి బూర్గంపహాడ్ ఫిబ్రవరి 24

:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక లో



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సోమవారం బూర్గంపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు సంబంధించి అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... సారపాక వద్ద బూరం అర్జున్ ట్రాక్టర్ డ్రైవర్ తన యజమాని బూడిదల అప్పారావు ఆదేశాల మేరకు తాళ్లగొమ్మూరు గ్రామా శివారులో అక్రమంగ నిల్వ ఉంచిన ఇసుకను ట్రాక్టర్ నెంబర్ %ూ్రా37ుజ%4150 లో లోడ్ చేసుకొని వెళ్తుండగా బూర్గంపాడు పోలీసు సిబ్బంది పట్టుకుని, కేసు నమోదు చేసినట్లు బూర్గంపాడు హౌస్ ఆఫీసర్ ఈ.రాజేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఇటీవల మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమ ఇసుక, మట్టి తోలకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువ అవుతున్న నేపథ్యంలో బూర్గంపాడు పోలీసులు అక్రమ ఇసుక, మట్టి రవాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమాలకు పాల్పడుతూ దొరికిన ఏ వాహనాన్ని వదలకుండా బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ అక్రమ రవాణాలను కట్టడి చేసేందుకు కృషి చేస్తున్నారని పలువురు అభినందిస్తున్నారు.

## ఎండు గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



ప్రజాకలం ప్రతినిధి పాల్వంచ ఫిబ్రవరి 24

:ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి హైదరాబాదుకు భద్రాచలం పాల్వంచ మీదుగా ఎండు గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ సుంకరి రమేష్ మరియు సిబ్బంది పాల్వంచలోని నవభారత్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హెూండా డ్రీమ్ యుగ బైక్ AP 20AP4968 మీద ఐదు కేజీల ఎండు గంజాయిని మర్రి సాయి తేజ, కట్ల వివేక్ రెడ్డి తరలిస్తూ పట్టుబడినారు. ఈ గంజాయి AOB నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నారు అనే సమాచారాలు పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన గంజాయి విలువ రెండు లక్షలు ఉంటుందని సీఐ సుంకర రమేష్ తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సుంకర రమేష్, హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్, హనుమంతరావు, ఉపేందర్ లను డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ వీబీ కమలహాసన్ రెడ్డి (ఐ పి ఎస్ )ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి అభినందించారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

- వెంకటేష్ పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి




ఖమ్మం ఫిబ్రవరి 24( ప్రజా కలం న్యూస్ )

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న నారాయణ,శ్రీచైతన్య ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి పి. డి. ఎస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణ కాలేజీ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లుపాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్ ,ఈ టెక్నో , ఫౌండేషన్ ,ఈ–టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్చగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కాలేజీ పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే కాలేజీ లను రాన్ చేస్తూ కనీసం అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నా అధికారులకు ఇవి కనిపించడం లేదా అని వారిని వారు ప్రశ్నించారు. కాలేజీ లలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసీ రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, చట్ట విరుద్ధంగా కరపత్రాలు,బ్యానర్లు,యాడ్స్ తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పి ఆర్ ఓ లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున తక్షణమే విద్యాశాఖ అధికారులు,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చెప్పాడుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా పి డి ఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, సాధిక్, యశ్వంత్, నసీర్, అశోక్, అన్వేష్, గణేష్, మహేష్, రాజేష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు

---

**హన్మాజిపేట స్కూల్లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

**పూర్వ విద్యార్థుల జన జాతర**

**1949-2025వజ్రోత్సవం - మహానందోత్సవం**

**హన్మాజిపేట ఒడిలో 75 ఏళ్ల బడి పండుగ**

**దశాబ్దాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.**

**ఈ పాఠశాల నుంచి చదివి ఉన్నత స్థానాల్లో..**

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్**

**మాజీ జడ్పీ చైర్ పర్సన్ రవీంద్ర గౌడ్ భావోద్వేగ ప్రసంగం**

**హనుమాజీపేట ను సినారె మండలం గా ప్రకటించాలని డిమాండ్**










రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 24 ప్రజాకలం ప్రతినిధి :

వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వజ్రోత్సవ 75 వసంతాల వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. పదోతరగతి చదివిన అనంతరం కొన్నేళ్లకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేశనం జరుపుకోవడం షరా మామూలే. కానీ ఇక్కడ మాత్రం 75 వసంతాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు జరుపుకొని సుమారు రెండు వేలకు పైగా పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగి పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యుడు, స్వర్గీయ సి. నారాయ ణరెడ్డి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. నెల రోజులుగా 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల కోసం పూర్వ విద్యార్థులు కలవాలనే తపన తో కొంతమంది యువకులు, పూర్వ విద్యార్థుల పట్టుదల,శ్రమ, కళ నేడు నిజమైంది. సి.నారాయణరెడ్డి ప్రభుత్వ పాఠశాల కోసం మూడెకరాల సొంత స్థలాన్నిచ్చిన ఈ ప్రభుత్వ పాఠశాలలోనే ఈ మూడు తరాల వేడుకలు ముచ్చటగా జరిగా యి. హన్మాజిపేటతో పాటు దాదాపు పది గ్రామాల పూర్వ విద్యార్థినీవి ద్యార్థులు, అప్పటి కొంతమంది అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు సన్మానం చేశారు. పాఠశాలలో చదువుకున్న పదోతరగతి విద్యార్థుల బృందం పరిచయ కార్యక్రమం నిర్వ హించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బడిని గుర్తుచేసుకుంటూ పోటాపోటీగా గ్రూప్ ఫోటోలు, సెల్ఫీలు దిగారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు కార్యక్రమానికి హాజరు కాలేదు వారు వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సందేశాన్ని పంపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనకు అభినందనలు తెలువుతూ పంపించిన సందేశాన్ని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సభకు చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నుండి 2025 సంవత్సర వరకు 75 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకురావడం సంతోషకరమన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి హాజరై నిర్వాహకులను అభి నందించారు. కార్యక్రమం లో పాల్గొన్న పూర్వ విద్యార్థి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల రవీంద్ర గౌడ్, భావోద్వేక ప్రసంగం అందరిని ఆకర్షించింది. ఆలోచింపజేసింది కూడా. హనుమాజీపేటలో బాలికల జూనియర్ కళాశాల సినారె పేరు మీద మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ పాఠశాల నుంచి పైస్థానాలకు..

హన్మాజిపేట జెడ్పీ హెచ్ ఎస్ లో చదివి ఎంతోమంది వివిధ రంగాల్లో రాణిం చారు. అందులో ప్రధానంగా గ్రామానికి చెందిన స్వర్గీయ రచయిత డా.సి. నారాయణరెడ్డి, శాతవాహన రిటైర్డ్ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ సంకశాల మల్లేశం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా, మరిపెల్లి ప్రభాకర్, రాజకీయ రంగంలో జడ్పీ చైర్మన్ గా వెలుగొందిన తీగల రవీంద్ర గౌడ్, హైకోర్టు న్యాయవాదీ తీగల రాంప్రసాద్, తోపాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఈ పాఠశాల విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాల్లో వెలుగొందుతున్నారు.

వజ్రోత్సవాల విజయవంతానికి కృషి చేసిన ఆరు కమిటీలు

75 వసంతాల వజ్రోత్సవ వేడుకల నిర్వహణ కోసం ఆరు కమిటీలను ఏర్పాటు చేశారు. కన్వీనర్ గా జంకె మల్లేశం తో పాటు కమిటీ ముఖ్యులుగా లాయక్ పాషా, మర్రిపెల్లి ప్రభాకర్, కొలిపాక నరసయ్య, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య లతోపాటు మరికొంతమందిని ప్రకటించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిసాయి. వజ్రోత్సవ వేడుకల సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. హాజరైన ప్రతి పూర్వ విద్యార్థులకు, అతిథులకు మేమెంటోళ్లు అందజేసి సత్కరించారు.

భోజన సౌకర్యం ఏర్పాటుచేసిన1982 –83 బ్యాచ్

వజ్రోత్సవ వేడుకలకు హాజరైన సుమారు రెండు వేల మంది పూర్వ విద్యార్థులు, అతిథులు, హాజరైన ప్రముఖులకు భోజన ఏర్పాట్లను 1982– 83 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు..

వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులకు, అతిథులకు భోజన ఏర్పాట్లు చేసిన 1982–83 బ్యాచ్ కు నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని లాయక్ పాషా, తాటిపల్లి శ్రీనివాస్, దుర్గం పరశురాం, కొలిపాక శ్రీనివాస్ విజయవంతం చేయగా వారికి బ్యాచ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

### బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురూజీ

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 24.

దౌల్తాబాద్ మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైనట్లు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరత్ శర్మ గురూజీ అన్నారు. మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి కైలాసపురంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను నిర్వహించామన్నారు. బుధవారం రోజున ఉదయం బ్రాహ్మణోత్సవములతో స్వామివారికి అభిషేకం నిర్వహించి సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు గణపతి పూజా, పుణ్యవచనం కార్యక్రమం 8 గంటల నుండి 9:30 గంటల వరకు శివపార్వతుల కళ్యాణోత్సవం 10.30 నుండి11.30 వరకు మహా దేవదేవుడికి స్పటిక లింగార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11.45 నుండి మాన్యాస పూర్వక నమక చమక పారాయణం చేస్తూ మా దేవుడికి చతరుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలతో సహా జిల్లా నుండి రాష్ట్రం నుండి ప్రజలందరూ ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు భగవత్ బంధువులందరూ స్వామివారి కళ్యాణోత్సవం అభిషేకాన్ని వీక్షించాలని తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో కొందరు వెంకటరెడ్డి, కనకయ్య, షబ్బీర్, సలీం, విష్ణు, కిషన్, సందీప్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## యువత వృత్తి రంగాల్లో రాణించాలి - కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్

మన్సురాబాద్,ఫిబ్రవరి24(ప్రజా కలం ):

యువత వృత్తి రంగాలను ఎంచుకొని రాణించాలని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నాగోల్ పరిధి లో రవి కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన మెన్స్ బ్యూటీ సెలూన్ ను ఆదివారం ఆమె ప్రారంభించారు. అత్యాధునిక పరికరాలతో కూడిన ఈ సెలూన్ లో పురుషులను అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.



## ఏజెన్సీలో యదేచ్ఛగా సాగుతున్న మిర్చి దందా

**పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు...**

**లైసెన్సు లేకుండా మిర్చి కనుగోలు చేస్తున్న వలస వ్యాపారస్తులు...**

**మిర్చి పంటకు మద్దతు ధర ఇప్పించి,**

**రైతులను మోసం చేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి...**

**అధికారులకు ఫిర్యాదు పత్రం అందజేసిన బిఎస్పీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి...**

వెంకటాపురం ఫిబ్రవరి24 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిఎస్పీ మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి మిర్చి రైతులకు మద్దతు ధర ఇప్పించాలని అలాగే రైతులను మోసం చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారి డీటీకి మరియు వ్యవసాయ శాఖ అధికారి ఏవో కి ఫిర్యాదు పత్రం అందజేశారు. మండలంలోని మిర్చి రైతుల పంటకు సరైన గిట్టుబాటు ధర లభించక రైతులు అధిక మొత్తంలో నష్టపోతున్నారని, అలాగే పెట్టుబడి పేరుతో రైతులను మోసం చేస్తున్న దళారులు అనగా వేరే ప్రాంతం నుండి వచ్చిన వ్యాపారస్తులు రైతులకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చాక తక్కువ ధరకి కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండా వారు మిర్చి కనుగోలు చేయడానికి ఎలాంటి ఈ లైసెన్సులను కలిగి లేరు. అదేవిధంగా కాటాకు గవర్నమెంట్ వేసిన సీలు లేదు. గవర్నమెంట్ కి చెస్ రూపంలో చెల్లించవలసిన రుసుము కూడా చెల్లించడం లేదు. చతిస్గడ్ బస్తరి నుండి వచ్చి చర్ల లో నివాసం ఉంటున్న ఒక వ్యాపారి ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతూ రైతులకు పెట్టుబడి పేరుతో అధిక మొత్తంలో మోసం చేస్తూ మిర్చి వ్యాపార దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడని, అంతేకాకుండా ఆంధ్రకు చెందిన తాడేపల్లిగూడెం నుండి కూడా కొంతమంది వ్యాపారస్తులు వచ్చి తక్కువ ధరకు మిర్చి కనుగోలు చేస్తున్నారని బిఎస్పి మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి వినతి పత్రం ద్వారా అధికారులకు తెలియజేయడం జరిగింది. కావున వెంటనే అధికారులు స్పందించి మిర్చి రైతులకు మంచి గిట్టుబాటు ధర ఇప్పించి వ్యాపారం పేరుతో రైతులను మోసం చేస్తున్న బస్తరి మరియు తాడేపల్లిగూడెం(ఆంధ్ర)కు చెందిన మిర్చి కనుగోలు వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గణేష్ చారి కోరారు

## కొనసాగుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




ఎల్లారెడ్డి ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి : ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నే గెలిపించాలని ఆ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. సోమవారం ఆయన ఎల్లారెడ్డి పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలువురు పట్టాభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ఫోన్ కాల్స్, మెసేజ్లతో హోరెత్తుతున్న మొబైల్ లు...

### - ప్రచారానికి నేడే చివరి రోజు కావడంతో మరింత తీవ్రతరంగా మెసేజ్లు ఫోన్లు
### - ఫోన్ కాల్స్ తో విసుగెత్తి తలలు పట్టుకుంటున్న పట్టాభద్రులు టీచర్స్...

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి : కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టాభద్ర, టీచర్ ఓటర్లకు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేరిట వస్తున్న వందలాది ఫోన్ కాల్స్, మెసేజ్లు విసుగెత్తి స్తున్నాయి. అనుక్షణం వస్తున్న ఫోన్ కాల్స్, మెసేజ్లను చూస్తూ ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. ఈ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 100 మంది అభ్యర్థులు ఉండగా, నామినేషన్లు ఉపసంహరించుకునే సమయానికి 56 మంది బరిలో మిగిలారు. 15 కొత్త జిల్లాల పరిధిలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాలలో 3,55, 159 మంది పట్టాభద్ర ఓటర్లు ఉన్నారు. బిజెపి, కాంగ్రెస్ ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటీలో ఉండడంతో వారి పేరిట మెసేజ్లు, ఫోన్ కాల్స్ విపరీతంగా వస్తున్నాయి. తనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పేర్కొంటూ టెలికాలర్స్ ఫోన్లు చేస్తుండగా, మరోవైపు టెక్ట్స్ మెసేజ్లు కూడా వస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల వేళ తమకు వస్తున్న ఫోన్ కాల్స్, మెసేజ్ లు సహనానికి పరీక్ష పెడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో ఈ ఫోన్ కాల్స్, మెసేజ్ ల ఉధృతి మరింత వేగవంతం అయింది.


Dear Gone Srikanth Garu,
I ALPHORES NARENDER REDDY VOOTUKURI, Graduates' Constituency Congress Party MLC Candidate.
I request U to WRITE Your FIRST (1) PREFERENTIAL VOTE beside my name in SERIAL No.2 in the GRADUATES' MLC ELECTIONS on 27th Feb,'25.
Your Sl.No :- 156
Polling Booth No. :- 187
Location :- Meeting Hall Municipal Office, Yellareddy Muncipality

## ఒకే కాన్పులో ముగ్గురికి జన్మనిచ్చిన మహిళ.

### - ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కానుపు.
### - ఎంతో రిస్కుతో సురక్షితంగా డెలివరీ.
### -జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ

గజ్వేల్:24 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

తన ప్రాణాన్ని పణంగా పెట్టి పండంటి ముగ్గురు బిడ్డలకు ఓ మహిళ జన్మనిచ్చింది. ఈ సంఘటన ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి గజ్వేల్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. ఒకే కాన్పుకు ముగ్గురు పిల్లలు( ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడబిడ్డ)కు మహిళ జన్మనిచ్చింది. వివరాలకు వెళితే గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని అడవి మసీదు గ్రామానికి చెందిన నాగరత్న-భర్త నర్సింలు దంపతులు. వీరికి వివాహమై ఏడు సంవత్సరాలు అవుతుంది. సంతానం లేదని బాధపడుతున్న సమయంలో ఏకంగా ఒకే కాన్పులోనే ముగ్గురు పిల్లలు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్ఎంఓ డాక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే ముగ్గురు పిల్లలు జన్మించడం చాలా సంతోషమన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి అనస్థీషియా శుశిలా, అఫ్రోజ్, నర్సింగ్ సూపరిండెంట్, హెడ్ నర్స్, ఓటీ సిబ్బందిని అభినందించారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని అంజిరెడ్డి గెలుపు ఖాయం

### -ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 30 ఏళ్లుగా ప్రజా సేవ
### -గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకుడు నరసింహ ముదిరాజ్

గజ్వేల్:24 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకుడు నరసింహ ముదిరాజ్ అన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల పట్టభద్రుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27న తెలంగాణ లో జరగనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డినీ గెలిపించాలని అన్నారు.వారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా 30 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్సీగా గెలిపిస్తే గ్రాడ్యుయేట్లకి విద్య,విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశాల కల్పన,నిరుద్యోగ నిర్మూలనాకు ప్రాధాన్యం,స్వయం ఉపాధి, గ్రాడ్యుయేట్ల సంక్షేమ భద్రతకు పెద్దపీట కల్పిస్తారని అన్నారు. ఉద్యోగుల హక్కులకై పోరాటం, న్యాయవాదుల సంక్షేమానికి కృషి,వైద్య రంగ అభివృద్ధికి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు.పట్టభద్రుల కోసం ప్రశ్నించే గొంతుకగా నిలబడుతారని తెలిపారు.గ్రాడ్యుయేట్ లందరూ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సందిరి రాజు,శివలింగు వినోద,షిర్లా స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆశపడి ఓటేశారు...
# ఇప్పుడు గోస పడుతున్నారు...

### - కాంగ్రెస్ ఉచిత హామీలను నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజలు - లక్కీడ్రాప్ లాటరీ సీఎం రేవంత్ రెడ్డి
### - అన్ని వర్గాలను మోసం చేసిన రేవంత్ ప్రభుత్వం - ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి
### - దేశం కోసం ప్రజల భవిష్యత్తు కోసం బిజెపికి, మోడీకి అండగా ఉండాలి
### - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మహబూబ్నగర్ ఎంపీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి : గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి వారికి అధికారం కట్టబెట్టారని, ఇప్పుడు హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు గోసపడుతున్నారని మహబూబ్ నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన ఎమ్మెల్సీ ఓటర్ల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నోటికొచ్చిన హామీలు ఇచ్చి, ప్రస్తుతం అధికారంలోకి వచ్చినాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, ప్రజలందరినీ మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ తమ సొంత ఎమ్మెల్యేలను కూడా నమ్మకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టలేని దుస్థితికి చేరుతుందని ఆమె ఎద్దేవా చేశారు. ఇందుకు ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే కారణమన్నారు.

**బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకలవుతారు....**

రాష్ట్రంలో ఈనెల 27న జరగనున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే శాసనమండలిలో పట్టాభద్రులు, టీచర్ల తరఫున ప్రశ్నించే గొంతుకలవుతారని డీకే అరుణ అన్నారు. అంతేగాక పటిష్టమైన ప్రతిపక్ష పాత్ర బిజెపి పోషిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు విద్యావంతులు మేధావులు కనుక వారు ఆలోచించి ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. యువ ఓటర్లు అధిక సంఖ్యలో ఉండడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎలా వేయాలో ఆమె బ్యాలెట్ పేపర్ను చూపిస్తూ వివరించారు. పార్టీ అభ్యర్థి పేరు పక్కన ఉన్న గడిలో ఒకటి అనే నెంబరు మాత్రమే రాయాలని వన్ అని గాని ఎస్ అని గాని రోమన్ అంకెలను గాని రాయకూడదని ఆమె సూచించారు. రిటర్నింగ్ ఆఫీసర్ ఇచ్చిన పెన్నును మాత్రమే వాడాలని ఆమె కోరారు.

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలు లేకుండా చేసింది....**

గతంలో 10 ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రశ్నించడానికి ప్రతిపక్షం లేకుండా చేసిందని, తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారని విమర్శించారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకుండా ఫామ్ హౌస్ నుంచే పాలన కొనసాగించారని, ఇది గమనించిన ప్రజలు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి రుచి చూపించారన్నారు. ఇప్పుడు ఆ పార్టీ పరిస్థితి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేని దుస్థితికి చేరుకుందని ఆమె విమర్శించారు. ప్రజలు చాలా చైతన్యవంతులని ఎవరికీ ఎప్పుడు అధికారం కట్టబెట్టాలి, ఎవరిని ఎప్పుడు ఇంటికి పంపాలో వారికి స్పష్టంగా తెలుసని అన్నారు. అందుకే రాజకీయ పార్టీలు, నాయకులు ప్రజలను తక్కువ అంచనా వేయకూడదని అన్నారు.

**ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కేవలం బీజేపీకే సాధ్యం.....**

కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఘనత కేవలం బిజెపికి మాత్రమే సాధ్యమైందని ఆమె అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి ఉన్న ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడంతోనే వారికి తిరిగి మళ్లీ అధికారం కట్టబెట్టడం జరిగిందన్నారు. దేశంలో ఎటు చూసినా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఇటీవల పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిందన్నారు. రూ.12 లక్షల వరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ కట్టే అవకాశం లేకుండా మినహాయింపు ఇచ్చిందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రజల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహా కుంభమేళాలో కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్న ఆ ప్రాంతాలని ఎంతో స్వచ్ఛతతో, పరిశుభ్రంగా ఉంచడం ఉత్తరప్రదేశ్ గవర్నమెంట్ కు, బిజెపికే సాధ్యం అన్నారు.

**లక్కీ డ్రాప్ లాటరీ సీఎం రేవంత్ రెడ్డి....**

సీఎం రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అవుతానని కలలో కూడా ఊహించి ఉండడని, కానీ అదృష్టవశాత్తు లక్కీ డ్రాప్ లో లాటరీ తగిలిన మాదిరిగా సీఎం కావడం ఆయనకు కలిసి వచ్చింది అన్నారు. అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కేబినెట్లోని మంత్రులే సహకరించడం లేదని విమర్శించారు. మరోవైపు ఎమ్మెల్యేలు గుంపులు గుంపులుగా శిబిరాలు నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తన సీఎం సీటు ఎప్పుడూ ఊడిపోతుందో తెలియని నిస్సహాయ స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆమె ఎద్దేవా చేశారు.

అంతకు ముందు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ జనరంజక పాలన అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వారిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అనంతరం డీకే అరుణ ను స్థానిక బిజెపి నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల విజయానికి నిరంతరం కృషి చేస్తున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ హైమారెడ్డిని డీకే అరుణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి హైమారెడ్డి, పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మండల, పట్టణ అధ్యక్షులు నర్సింలు, రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్, రాష్ట్ర నాయకులు దేవేందర్, కామారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షురాలు అరుణతార, కొవ్వూరు బాలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పీకే నరేష్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, ప్యాలాల రాములు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, గణేష్, పార్టీ ఆయా మోర్చాల కార్యవర్గ సభ్యులు, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంసాగర్ లో స్వయం పరిపాలన దినోత్సవం

## రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 24. విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలంలోని రాంసాగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవోగా సాయి తేజ్, ఎంఈఓగా ధనుష్, ప్రధానోపాధ్యాయురాలుగా నికిత, విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు విధులు నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయం, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, లావణ్య, సిఆర్పి స్వామి గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనాజీగూడలో చికెన్,ఎగ్ మేళా

## చికెన్ కోడిగుడ్లు వినియోగం అపోహలు వద్దు,అవగాహన ముద్దు

కంటోన్మెంట్ : ఫిబ్రవరి 24 ప్రజాకలం ప్రతినిధి

అల్వాల్ కానాజిగూడ లోని పెట్రోల్ బంకు వద్ద అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్, వెన్ కాబ్ చికెన్, కానాజిగూడ కొండల పటేల్ ఆధ్వర్యంలో చికెన్, కోడిగ్రుడ్లు వినియోగం పై చికెన్,ఎగ్ మేళా నిర్వహించారు. ఉడకబెట్టిన గుడ్లు,చికెన్ ను పంపిణీ




చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్ళ ఫారాలలో బర్డ్ ఫ్లూ వస్తున్న వదంతుల వలన ప్రజలు చికెన్, కోడి గ్రుడ్లు తినుటకు బయపడుచున్నారని ఇవి కేలవం అపోహ అని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితులో కోడి మాంసం, కోడి గ్రుడ్లను భాగా ఉడికించి తినటం వలన ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని వెల్లడించారు.ఈ సందర్భంగా చికెన్, కోడి గుడ్లు వినియోగిస్తున్న ఆహార ప్రియులకు అవగాహన కల్పించారు.చికెన్,గుడ్డు మేళాను ఏర్పాటు చేసి ఆహారం ను పంపిణి చేశారు.ఎగ్,చికెన్ తో తక్కువ ధరలో ప్రోటీన్ లభిస్తుందని, తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వెల్లడించారు.మరోవైపు వైద్య నిపుణులు సైతం శాస్త్రీయంగా తెలియచేశారని స్పష్టం చేశారు. ఇదే విషయం కరోనా టైమ్ లో కూడా నిరూపితమైనదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్ నరేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మహేష్, పిరాజుద్దీన్, మహిపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,బలవంత రెడ్డి, నాగేశ్వరరావు,అల్వాల్ చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మందికి స్నాక్స్, గుడ్లు పంపిణీ చేశారు.

# హైందవ సోదరుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

గజ్వేల్ నియోజకవర్గం :24 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం జబ్బాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్




ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందాడు. సోమవారం హైందవ సోదరులు ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించి 58,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది, అదే విధంగా మరో యువకుడు కర్ణాకర్ కరెంట్ షాక్ తగిలి గాయలైన కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూ వారి కుటుంబానికి అందివ్వడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అన్న విధాల ఏ సహాయమైన అందిస్తాము అని భరోసా ఇవ్వడం జరిగింది. స్వయం సేవకులు, హైందవ సోదరులు తమ గ్రామానికి విచ్చేసి సహాయం అందించినందుకు యువత, గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

# దివ్యాంగులకు అండగా నిలిచిన బీడీఎల్

## సీఎస్సార్ నిధులతో యంత్రాల కొనుగోలు

## డా.బీవీ రామ్ కుమార్ ఇండియా బుక్ అఫ్ అవార్డు

కంటోన్మెంట్ : ఫిబ్రవరి 24 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజక వర్గం బౌయిని పల్లిలోని ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్ భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (దివ్యాంగజన్), వికలాంగుల సాధికారత విభాగం 41వ వేడుకలు కన్నుల పండగా సాగింది. భారత్ డైనమిక్ లిమిటెడ్




జనరల్ మేనేజర్ ఎన్.సత్యనారాయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. BDL, CSR ఫండ్ ద్వారా విరాళంతో కొనుగోలు చేసిన యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. సమాజ సేవ చేయడంలో బీడీఎల్ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఇండియన్ బుక్ ఆఫ్ అవార్డ్స్ లో డా.బీ వీ రామ్ కుమార్ వికలాంగుల పునరావాస రంగంలో విశేష కృషి చేసిన సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి. వి. రామ్ కుమార్కి ఇండియన్ బుక్ ఆఫ్ అవార్డ్స్ లభించడం సంతోషంగా ఉందన్నారు. ఇండియా బుక్ రికార్డ్స్ నుండి డాక్టర్ మీనాక్షి రామ్ కుమార్ కు ధ్రువ పత్రాలను అందజేశారు.41వ వార్షిక దినోత్సవం సందర్భంగా, ఆర్ట్ గ్యాలరీ, QR కోడ్లు, యూట్యూబ్ లింక్ల రూపంలో సమాచారా న్ని అందించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ అడల్ట్ ఇండిపెండెంట్ లివింగ్ (DAIL) ట్రైనీలకు జాబ్ ఆఫర్ లెటర్లు పంపిణీ చేశారు. వార్షిక వేడుకలు PWDలు, దీర్ఘకాలిక కోర్సుల విద్యార్థులచే కలుపబడిన కార్యకలాపాలు, ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

# ఏడుపాయల జాతరకు ప్రత్యేక బస్సులు

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి ఫిబ్రవరి 24 ఏడుపాయల జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 26 27 28 తేదీల్లో భక్తుల రవాణా సౌకర్యం కొరకు ఏడుపాయల జాతరకు తెలంగాణ ఆర్టీసీ సంగారెడ్డి డిపో నుండి బస్సులు నడుపుతున్నట్లు సంగారెడ్డి డిపో పరిధిలోని శంకర్పల్లి సదాశివపేట సంగారెడ్డి జోగిపేట్ నుండి ఏడుపాయలకు ప్రతిరోజు 37 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఈనెల 26వ తేదీ నుండి 28 వరకు ప్రత్యేక బస్సుల్లో మహాలక్ష్మి స్కీం వర్తించదని వట్టిపల్లి దర్గా కు జోగిపేట్ నుండి బస్సులు నడుస్తాయని ఏడుపాయల జాతరకు వెళ్లే భక్తులకు స్పెషల్ బస్సులను స్వాధినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు



# అభివృద్ధి చేతకాక, అక్కసుతోనే సుధీర్రెడ్డి విమర్శలు- మధుయాష్కీ గౌడ్

### గెలిపించిన కాంగ్రెస్ పార్టీని, ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర సుధీర్ రెడ్డిది

### -జీవో నెంబర్ 118, ఇసుక లారీలు అడ్డపై మోసం చేసింది సుధీర్ రెడ్డి కాదా..?

### -అభివృద్ధిపై మాట్లాడే అర్హత ఆయనకు లేదు

### -రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి

**వనస్థలిపురం ,ఫిబ్రవరి24.(ప్రజా కలం )**

కాంగ్రెస్ పార్టీ టికెట్ మీద గెలిచి గెలిపించిన ప్రజలను, కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచిన నీతి, నిజాయితీ లేని నీతిమాలిన వ్యక్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ విమర్శించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు విషయంలో ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు నేపథ్యంలో మధుయాష్కీ జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, స్టాండింగ్ కమిటీ మెంబర్ సుజాత నాయక్ , కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి లతో కలిసి వనస్థలిపురంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నానని మూసిలో బురద తీస్తానని కాంగ్రెస్కు వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ లో చేరాడని.. మూసి కార్పొరేషన్ చైర్మన్ ల సుధీర్ రెడ్డి చేసిందేమీ లేదన్నారు. తిరిగి కాంగ్రెస్ లో చేరేందుకు ఢిల్లీలో అధిష్టానం దగ్గర చక్కర్లు కొట్టడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళ్ళ వేళ్ళపడడం చేశాడని విమర్శించారు. జీ వో 118 పేరుతో ప్రజలకు పనికిరాని డాక్యుమెంట్ చేతిలో పెట్టి ప్రజలను మోసం చేసిన చరిత్ర సుధీర్ రెడ్డిది, అప్పటి ప్రభుత్వానిదని విమర్శించారు. అభివృద్ధి చేతకాక, హామీలతో ప్రజలను మోసం చేసి అసమర్థతతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కోసం తీసుకువచ్చిన జీఓ నం.118 వల్ల సమస్య తీరక, బ్యాంకు లోన్లు రాక, ఇంటి అనుమతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో ప్రజలను సుధీర్ రెడ్డి మోసం చేసింది నిజం కాదా..? ఓట్లు వేయించుకొని వెన్నుపోటు పొడిచినట్లు కాదా..? అని ప్రశ్నించారు. ఇసుక లారీల అడ్డాను టీజీఐఐసీ స్థలంలోకి తరలించి ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పిస్తామని లారీ యజమానులకు చెప్పిన సుధీర్ రెడ్డి . ఇప్పుడు ప్రైవేటు వారికి ఆ స్థలాన్ని కేటాయించి లారీ యజమానులను మోసం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హాయంలోనే పార్కింగ్ టెండర్లు పిలవటం... ఆ టెండర్లో సుధీర్ రెడ్డికి చెందిన అనుచరుడితో టెండర్ వేయించింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. ఇలా జీఓ నం.118 ద్వారా, లారీల పార్కింగ్ ప్రైవేటు వ్యక్తులకు కేటాయింపు ద్వారా ప్రజలను సుధీర్రెడ్డి కళ్ల ముందు మోసం చేశాడని ఆరోపించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలపై జిల్లా ఇన్చార్జి 'మంత్రి శ్రీధరాబాబు పేరు పెట్టకుండా స్వార్థబుద్ధితో పనులు ప్రారంబించిన వ్యక్తి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు జిల్లా ఇన్చార్జి మంత్రి ని అధికారులు వారి ప్రోటోకాల్ ప్రకారం పిలుస్తారు. దాంట్లో కాంగ్రెస్ నాయకుల జోక్యం ఉండదనే సోయి కూడా ఎమ్మెల్యేకు లేదా..? అని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు మంత్రి తో పాటు ఎమ్మెల్యే ని కూడా.. ప్రోటోకాల్ పాటించే పార్టీ తమదని పేర్కొన్నారు. అయినప్పటికీ నియోజకవర్గంలో కొన్ని పార్కుల పనులు ఇంకా నడుస్తున్నాయి. ఉదాహరణకు మన్సూరాబాద్ బాలాజీనగర్ కాలనీ పార్కు, కామినేని వద్ద ఆక్సిజన్ పార్కు పనులు నడుస్తున్నాయి. బాలాజీనగర్ పార్కులో సగం పనులే పూర్తి కాగా, తను చొరవ చూపి ఓపెన్ జిమ్, వాచ్మెన్ రూం, మూత్రశాలలు, పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేస్తున్నారని కార్పొరేటర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, సుజాత నాయక్, వెంకటేశ్వర రెడ్డి లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ నిత్యం ప్రజల్లో ఉంటూ, కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తుంటే.. ఎమ్మెల్యే కు వణుకుపుడుతుందని, అందుకే తన అక్కసును వెల్లగక్కుతున్నాడని విమర్శించారు. మధుయాష్కీ ఇటీవల చంపాపేట, హస్తినాపురం డివిజన్లలో జోనల్ కమిషనర్ను పిలిపించి.. వరద నీటి సమస్యను పరిష్కారం కోసం దిశానిర్దేశం చేశారన్నారు. వనస్థలిపురం డివిజన్లోనూ వరద నీటి, రోడ్ల సమస్యలను, పార్కు అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడి కొన్నింటిని నిధులు మంజూరు కూడా చేయించారన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హాయత్నగర్ వీరన్నగుట్ట వద్ద ఆగిపోయిన డ్రైనేజీ ట్రంక్లైన్ పనులను అధికారులతో మాట్లాడి తిరిగి ప్రారంభించేలా చొరవ తీసుకున్నారన్నారు. బీఎన్రెడ్డినగర్ డివిజన్లోని గ్రంథాలయ సముదాయంలో ఆయా అసోసియేషన్లకు భవనాల నిర్మాణం పైనా చొరవ తీసుకొని పరిష్కారం చూపుతున్నారన్నారు. పార్కులన్నీ ఇప్పుడు యధావిధిగా ప్రజలు వినియోగించుకుంటున్నారని... ఆ పార్కులపై అజమాయిషి అంత కాలనీ సంక్షేమ సంఘాల కు ఉంటుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ నాయకులెవరూ అడ్డపడరని, ఆ వక్రబుద్ధి సుధీర్రెడ్డికే ఉందని విమర్శించారు. అభివృద్ధి చేతకానీ తన అసమర్థతను కాంగ్రెస్ నాయకులపై తోసేయాలని చూస్తున్నాడని విమర్శించారు. సుధీర్రెడ్డి ఆరోగ్యంపై దుష్ప్రచారం చేసే దుర్బుద్ధి మీ బీఆర్ఎస్ నాయకులకే ఉన్నట్లుంది. తమ కాం గ్రెస్ నాయకులకు ఎవరికీ అలాంటి చిన్న మనస్థత్వం ఉండదు. మీరు ఆరోగ్యంగా ఉండాలనే మేము కోరుకుంటాము. గతంలో జోనల్ కమిషనర్ను నీ అదుపాజ్ఞలో పెట్టుకున్నావు. ఇప్పుడు అలా కుదరకపోవటంతో జోనల్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నావు. జోనల్ కమిషనర్ ప్రతి డివిజన్, కాలనీలో తిరుగుతూ నిధులు మంజూరు చేస్తున్నారు. గతంలో ఎనాడైనా జోనల్ కమిషనర్, అధికారులను ప్రజల్లో తిరగనిచ్చారా..? అక్కసుతోనే ఎమ్మెల్యే ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నెలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దౌల్తాబాద్ లో శివరాత్రికి ముస్తాబైన శంభు లింగేశ్వర స్వామి ఆలయం

## 25 నుండి 27 వరకు కొనసాగునున్న ఉత్సాహాలు

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్




సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 24. కొండపై కొలువుదీరిన ఆలయం అది. నిత్య పూజలు అందుకుంటూ భక్తుల పాలిట కొలిచే కొంగుబంగారంగా నిలిచే మహిమగల దేవుడు ఆ పరమేశ్వరుడు. స్వయంభుగా వెలిసిన ఆ స్వామి యొక్క చరిత్ర, స్వామి కరుణ కటాక్షాలు తెలియాలంటే ఈ ఆలయాన్ని తప్పకుండా ఇక్కడి భక్తులు దర్శించుకోవాల్సిందేనంటున్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామిపై స్వేచ్ఛ ప్రత్యేక కథనం.. సిద్దిపేట జిల్లాకు 37 కిలో మీటర్ల దూరంలో స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి, శ్రావణ మాసాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ ఆది వేణుగోపాల్ తెలిపారు. గుడిలో ఉన్నది స్వయంభు లింగం ఎవరు ప్రతిష్టించినది కాదు. భక్తుల కోసం స్వయంభు లింగంగా వెలిసిన శ్రీ శంభులింగేశ్వర దేవాలయం అతి పురాతనమైనది. రెండు వందల ఏళ్లుగా ప్రత్యేక పూజలు అందుకుంటుంది. దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ స్వయంభు శంభులింగేశ్వర ఆలయం రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి దూరపు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఇక్కడ దర్శించుకోవడం ఆనవాయితి. దర్శించుకున్న వారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఇక్కడి ప్రతి ఏటా వచ్చే భక్తులు కథలు కథలుగా చెప్పుకుంటారు. ఐతే మహాశివరాత్రి పురస్కరించుకొని స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయ జాతర కోసం ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ప్రస్తుతం మండల కేంద్రమైన వర్గల్గా పిలవబడుతున్న గ్రామం దశాబ్దాల పూర్వం ఓరుగంటిగా పిలవబడేది. ఓరుగంటి కొండ గుహాలో స్వయంభు శంభు లింగేశ్వర స్వామి కొలువుదీరి భక్తుల కొంగుబంగారమై ప్రస్తుతం పూజలు అందుకుంటున్న ఆ పరమేశ్వరుడు అక్కడి నుండి అలిగి దౌల్తాబాద్ కొండమీది వచ్చినట్లు స్వామివారి పాదాలు ఆనవాలుగా పట్టణంలో ఉన్నాయని, గతంలో కొంతమంది భక్తులకు ఆ పార్వతీ పరమేశ్వరుడు కలలో దర్శనమిర్చి నేను కొండపై కొలువుతీరి ఉండాలని చెప్పడంతో మరుసటి రోజు వారు దట్టమైన అడవితో కమ్ముకున్న ప్రాంతానికి వెళ్లి చూసేసరికి స్వయంభు శంభులింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చాడని ఇక్కడి పూర్వీకులు, ఆలయ పురోహితులు చెపుతుంటారు. ఆ రోజు నుంచి ఆలయ అభివృద్ధి నిర్మాణం కోసం గ్రామస్థులు చందాలు వేసుకొని చిన్న దేవాలయాన్ని నిర్మించి దశాబ్ద కాలం నుండి అంచలంచలుగా ఆలయ అభివృద్ధి చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి కోసం వేలాదిమంది భక్తులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు లింగేశ్వరుడు. సంతానం లేని వారికి సంతానం కలుగుతుం దనేది భక్తుల నమ్మకం. సుమారుగా 200 సంవత్సరాలకు పూర్వం సిరిగారి బాలయ్య దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలగకపోవడంతో సంతానం కలిగితే స్వామివారి కొండకు మెట్లను నిర్మిస్తానని మొక్కుకున్నారు. సంతానం కలిగిన వెంటనే కొండపైకి భక్తులు వెళ్లేందుకు రాతిమెట్లను ఏర్పాటు చేశారు. డాక్టర్ మురళి దంపతులకు సంతానం కలగడంతో గోపురం పైన పార్వతీ పరమేశ్వరి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి తెల్లవారుజామున అగ్నిగుండాలను ఏర్పాటు చేసి అందులో భక్తులు హర హర మహాదేవ శంభో అంటూ నడుస్తూ మొక్కులు చెల్లించడం ఈ ఆలయ విశిష్టత. ప్రస్తుతం స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్ హైదరాబాద్ జంట నగరాల్లో ఉంటున్న తన స్నేహితుల ద్వారా జాతర కోసం విరాళాలను సేకరించి మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయానికి అనుబంధంగా గోశాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి చేర్చి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. 108 ఎకరాల ఆలయ భూములను పరిరక్షించాలని ఆది వేణుగోపాల్ (ఆలయ చైర్మన్) అన్నారు.


# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### -రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

### -కేసు నమోదు చేసిన ఎస్సై ఆర్ ఉమాసాగర్



ఎండపల్లి, ఫిబ్రవరి 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని రాజారాంపల్లి వద్ద ముర్మూర్ గ్రామం నుంచి రాజారాంపల్లి కి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను సోమవారం రోజున రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ ఆర్ ఉమాసాగర్, ఆర్ ఐ రాజేశ్వరి, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, టాస్కోర్స్ అధికారులు తెలిపారు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నట్లు ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ ఉమాసాగర్ తెలిపారు.



# కుంభమేళా జలాలను పంపిణీ చేసిన రవీంద్ర ముదిరాజ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుంభమేళా ప్రయోగరాజ్ త్రివేణి సంగమం నుండి పవిత్రమైన జలాలను 50 మిల్లీమీటర్ల చొప్పున బాటిల్ లు తయారుచేసి 1500 మంది భక్తులకు జిల్లా పరిషత్ హై స్కూల్ suraram విద్యార్థులకు భక్తులకు అందించారు. ఈకార్యక్రమాన్ని చూసినటువంటి ప్రజలు రవీందర్ ని పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్తను కొనియాడారు. జలలను ప్రజలు అర్పించడం చాలా సంతోషం వ్య క్త చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రత్యేక పాఠ్యాంశంగా చేర్చాలి:అవిజె జమ్స్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంబేద్కర్ బాబు, జగ్జీవన్ లకు నిత్య పూలమాల 300 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మార్చి ఒకటో తారీకున సూరారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ భవనంలో జరుగుతున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సభ ముఖ్యఅతిథిగా రావాలని తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళిని విద్యా కమిటీ మెంబర్ వెంకటేష్, జ్యోత్న శివారెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసి భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేద్దామని విజ్ఞప్తి చేశారు. ఆహ్వానించిన వారిలో కార్యనిర్వాహకుడు మంచింటి అంజన్న ఆల్ ఇండియా రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు ఆల్ ఇండియా దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బూదాల అమర్ బాబు ఆల్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ దళిత సంక్షేమ సంఘం బి ఆనంద్ బాబు కలిసి ఆహ్వానించారు .

## దొడ్డమోని చంద్రం ప్రథమ వర్ధంతి సంస్కరణ సభ

### దొడ్డమోని చంద్రం సేవలు చిరస్మరణీయం

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 24, (ప్రజా కలం ప్రతినిధి)

ఉద్యమ నేతగా బారాస పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన దొడ్డమోని చంద్రం సేవలు చిరస్మరణీయమని ఉద్యమ కారుడిగా ఎన్నో కార్యక్రమాలలో తన వంతు సేవలను అందించారని మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు .పట్టణ కేంద్రంలోని జెవీ ఫంక్షన్ హాల్




లో ఆయన సంస్మరణ సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు ఆయన కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన పాటలతో తయారుచేసిన సిడిని ఆవిష్కరించారు .కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,చింతల వెంకటేశ్వర్ రెడ్డి , క్యామ మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీపాక వెంకటేష్ యాదవ్, పాటి సుధాకర్ రెడ్డి, కోట మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం

తుర్కపల్లి, ఫిబ్రవరి 24(ప్రజా కలం ప్రతినిధి)

పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉ



పాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న ఓటర్ ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై బిజెపి అలుపెరుగని పోరాటం చేసిందని, 317 జీవో కోసం బిజెపి పార్టీ కార్యకర్తలపై అనేక కేసులు అయినా భయపడకుండా పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శత్రు నాయక్, ఎమ్మెల్సీ ఎన్నికల మండల ప్రబారి కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు జక్కుల వెంకటేష్, ఏడుముల ఆంజనేయులు, డొంకెన రాజు గౌడ్, కందుకూరి చిన్న చలమయ్య, బినారం కనకయ్య, బొట్ల నరసింహ యాదవ్ ,గోనె కృష్ణ, ఆకుల భాస్కర్, పాముల రామచంద్రం, పాముల రవి ,గోగికార్ శ్రీను పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 24:

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు.



వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత కింద జిల్లాలో చేపట్టే కార్యక్రమాల గురించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలాన్నారు. ప్రధానంగా పొదుపు పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయాలని, అవగాహన ర్యాలీలు, వినియోగదారులతో ఆర్థిక అక్షరాస్యత సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నాబార్డు డీడీఎం ప్రవీణ్, మెప్మా పీ.డీ రాజేందర్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన చేసిన :ఉప్పుల శాంతి కుమార్

అడ్డగూడూరు 23 ఫిబ్రవరి (ప్రజాకలం ప్రతినిధి)

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ వసతి గృహాల సందర్శన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం రోజుఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఏఐఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ సందర్శన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా లో మోత్కూరు మండల కేంద్రంలోనీ ఎస్సీ బీసీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, అక్కడి విద్యార్థుల సమస్యలను అడిగి వివరంగా తెలుసుకున్నారు.మోత్కూర్ లోని బీసీ బాలుర



బాలికల ఎస్సీ బాలికల బాలుర వసతి గృహాల్లో కామన్ డైట్ అమలు కావట్లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చిన కామన్ డైట్ అన్ని వసతి గృహాల్లో అమలు చేయాలని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కామన్ డైట్ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం ఫోన్ కాల్ ద్వారా సంబంధిత జిల్లా శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పరీక్షల సమయంలో వార్డెన్లు తప్పనిసరిగా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సమయ పాలన పాటించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ... చదువులో శ్రద్ధ వహించాలని, పరీక్షల సమయంలో క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులు తమ హక్కుల గురించి తెలిసి,సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని,అన్ని రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేలా ముందుకు సాగాలని ఆయన సూచించారు. అదనంగా ,మూఢ నమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, స్వయం అభివృద్ధికి దోహదపడే మార్గాలను సూచించారు.విద్యార్థులు తమ సమస్యలను ఈ సందర్భంగా వెలువరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం, అభ్యాసం మెరుగుపరచడంలో ఏఐఎస్ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ,మాజీ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్,మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కలిసిన అడ్డగుడూర్ సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్..

### రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలపై చర్చించిన నాయకులు

అడ్డగూడూర్/ఫిబ్రవరి 24(ప్రజాకలం ప్రతినిధి)

హైదరాబాద్ లోని సీపీఎం తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నూతన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ గారిని మర్యాద పూర్వకంగా కలసి పూలేబొక్కే, శాలువత సన్మానించడం జరిగింది. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో రానున్న రోజుల్లో ఉద్యమాలు ఉదృతం చేయడం కోసం సంసిద్ధం కావాలని తెలిపారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యల గురించి ఖాళీగా రాకేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి కి అనేక సమస్యలు వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కూడా రాష్ట్ర కార్యదర్శి దృష్టికి తీసుకుపోవడం జరిగింది అదేవిధంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని కోరడం జరిగింది.

## హేతువాదాన్ని అలవర్చుకోవడమే గాడ్గేబాబా కు నిజమైన నివాళి

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 24:

తెలుగు బహుజన మహాసభ - మడ్డైల్యాండ్ ఆధ్వర్యంలో మన దేశీయ గొప్ప హేతువాది, ఇండియన్ సోక్రటీస్ సంత్ గాడ్గేబాబా 149వ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ముంబైలోని మడ్డైల్యాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఆరంభంలో కార్యకర్తలు దేబుజి చిత్రపటాన్ని చేతబూని జోహార్లు తెల్పారు.

ఈ సందర్భంగా మహాసభ ప్రముఖులు ఆవుల చిన్నబసప్ప మహారాజ్ మాట్లాడుతూ గాడ్గే దేబుజి తన జీవితాంతం మూఢనమ్మకాలకు విరుద్ధంగా సామాన్య జనానికి అర్థమైయేటట్లు హేతువాదాన్ని ప్రచారం ప్రసారం చేశారని, రాళ్ళను రప్పలను దేవుడిగా నమ్మడం కంటే అభాగ్యులను ఆదుకోవడంలోనే పుణ్యం లభిస్తుందని, దేనిని గుడ్డిగా నమ్మకుండా ప్రతి అంశాన్ని తర్కించాలని ఎలుగెత్తి చాటిన గొప్ప హేతువాది దేబుజి. మరోవైపు శ్రమజీవులు మద్య పానీయాల నుంచి దూరం ఉంటూ, తమ పిల్లల్ని ఉన్నత చదువుల కోసం ఎనలేని కృషి చేయాలని హితబోధ చేసిన మహనీయులని చిన్నబసప్ప కొనియాడారు. ఈ జయంతిలో మహాసభ సభ్యులైన సిందాల్ డేవిడ్, సప్పొగ నాగరాజ్, బుర్ల అంజి, అడ్డకుల చౌదరి, బజ్జీల రాం, ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) నాయకులు కున్బి నారాయణ, జంగం




లింగోజీ, ఎమ్ల సాయులు, తుమ్మల మార్కు, నేరే డేనియల్, అర్. ఇజాక్, కార్మిక నేతలైన చౌవల్ రమేష్, నరపాక లక్ష్మణ్ మహారాజ్, గాయకులు భీంరత్న మాలజీ, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## అధునాతన వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 24:

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అధునాతన వసతి,సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను అందుబాటులోకి తేవడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా వెల్లడిరచారు. సోమవారం ఆమె రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.రామకృష్ణారావు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలు, వసతుల కల్పన కోసం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే మంజూరీలు తెలుపబడిన ఆయా నియోజకవర్గాలలో సాధ్యమైనంత త్వరగా వీటి నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటును అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పనుల నాణ్యత, అధునాతన వసతి సదుపాయాల కల్పనలో ఎంతమాత్రం రాజీ పడకూడదని సూచించారు. ఆయా నిర్మాణ దశలకు అనుగుణంగా, పక్కాగా పరిశీలన చేసిన మీదట నిధులు చెల్లించాలని అన్నారు. అందరికి ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను అధునాతన సదుపాయాలతో అలరారేలా నిర్మాణాలు జరిపించాలని



సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, ఇప్పటికే జిల్లాలోని బోధన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ నియోజకవర్గాలలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలకు మంజూరీలు లభించాయని, తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ అంకిత్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్త రాసిన పేపర్ ను తగలబెట్టిన దళిత నాయకులు.

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 24:

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో దళితులకు, కొందరు ఉన్నత సామాజిక వర్గం వారికి మధ్య డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంబంధించి ఒక ఫ్లెక్సీ వివాదం ముదురుకుంది, దానిపైన ఇరు వర్గాలు పోలీసువారిని ఆశ్రయించడం జరిగింది. అయితే ఆ యొక్క వివాదం విచారణలో ఉండి, పరిష్కారం తేలకముందే ఆ వివాదానికి ముఖ్య కారకులు అని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈనాడు పత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి అదే గ్రామానికి చెందిన ఒక విలేకరి తన సొంత తప్పుడు నిర్ణయంతో కొందరు అధికారుల పేర్లను వుటంకిస్తూ "ముగిసిన ఫ్లెక్సీ వివాదం" అని తప్పుడు ప్రకటనను పేపర్ లో రాయటంతో, అది చూసిన దళిత సంఘాలు ఆ వార్తను తీవ్రంగా ఖండిస్తూ మనోభావాలు దెబ్బతీసేలా ప్రచురించిన ఈనాడుకు సంబంధించినటువంటి పేపర్లను భీంగల్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తగలబెట్టాయి, ఇందులో భాగంగా మండల అధ్యక్షులు భీమా రవీందర్, సునీల్ తోపాటు మండల నాయకులైనటువంటి బట్టు అనిల్ మేకల శ్రీనివాస్ గట్టు రతన్ అవినాష్ మాట్లాడుతూ, పత్రిక అంటే ప్రజల వారధిగా నిలుస్తూ ప్రజల గొంతుకై ప్రజా సమస్యలు అధికారుల ముందుంచి వాటికి పరిష్కారం చూపే విధంగా ముందుండాలి కానీ ఇలా తప్పుడు రాతలు రాసి ప్రజల్లో విద్వేషాలను రగిలించి రెచ్చగొట్టి వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండకూడదని,అలాంటి తప్పుడు రాతలు రాసినటువంటి ఈనాడు విలేఖరి పైన పై యజమాన్యం తక్షణమే చర్య తీసుకుని విధుల్లో నుంచి తొలగించాలని కోరారు. లేని పక్షంలో మా యొక్క ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని, ఈనాడు పత్రిక ఆఫీసు ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట చిన్న గంగారాం,చిత్తరి రాజేశ్వర్,గంట ప్రమోద్, చిత్తరి రమేశ్, బరకుంట గంగాదర్, ఎర్రోళ్ల రాము,రాజేశ్వర్, కొండూరి శ్రీనివాస్, శంకర్, రవి, రవీందర్, దాస్,దానియేలు, హరీష్,బి. గంగాధర్,పి.గంగాదర్, వెంకటేష్, రాహుల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి: టీడబ్ల్యూజేఎఫ్

ప్రజాకలం/ మేడ్చల్ (ప్రతినిధి)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈనేపథ్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందులో భాగంగా కింది సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం సమస్యలు 1. ఇండ్ల స్థలాల



విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలి. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసింది. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలి. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని కోరారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా మీరు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హరి ప్రసాద్, మేడ్చల్ జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది అశోక్, పి.శంకర్, మల్కాజిగిరి ప్రెసిడెంట్ పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ ప్రెసిడెంట్ జి.కృష్ణ, కూకట్ పల్లి కట్టెల మల్లేష్, పటేల్ నరసింహా, గోవిందరావు, శివ కుమార్, శివకుమార్ గౌడ్, సంజీవరావు. కుమార్ గౌడ్, బోల్లమల్ల నర్సింగరావు, దుర్గారావు, రోజారామణి. శివపార్వతి, రజిని, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు పోటి చేసేందుకు అభ్యర్థి లేడు: రేవంత్ రెడ్డి



నిజామాబాద్ : ఫిబ్రవరి 24 (ప్రజా కలం)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ కు అభ్యర్థి దొరకలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సోమవారం నిజామాబాద్లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలంటూ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కనీసం ఎన్నికల్లో పోటీకి అభ్యర్థి లేని ఆ పార్టీ తమ ప్రభుత్వాన్ని ఏ విధంగా పడగొడుతుందో ఆలోచించుకోవాలన్నారు.

## రేవంత్ రెడ్డికి కేసీఆర్ ఫోబియా: కవిత

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)



కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్లో నడుస్తోందని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అన్నారు. ముఖ్యమంత్రికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని, మైక్ పట్టగానే కేసీఆర్ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రాదన్నారు. అలాగే ప్రభుత్వాన్ని 10 పర్సెంట్ సర్కార్ అని పిలుస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి వెళ్లారన్నారు.

## వార్షిక పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు: అదనపు కలెక్టర్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)



పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఛాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయని వెల్లడించారు.

## భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 24:



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన క్రికెటర్ సిరాజ్కు కూడా గ్రూవ్-1 క్యాడర్ ఉద్యోగమిచ్చామని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని, సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చామని.. గుత్ప, అలీసాగర్ను అభివృద్ధి చేశామని ఇవన్నీ నిజమైతేనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, మదన్ మోహన్ రావు, నాగరాజు, ఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్రెడ్డి, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)



బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ యువకుడుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ SHO రఘుపతి తెలిపారు. మద్నూర్ చెందిన బాలిక శనివారం రాత్రి కామారెడ్డికి వెళ్లేందుకు నిజామాబాద్ కు వచ్చింది. అయితే వర్ని మండలానికి చెందిన సంతోష్ అనే యువకుడు ఆమెకు మాయ మాటలు చెప్పి తన బైకెపై తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.



## విధుల పట్ల నిర్లక్ష్యానికి చర్యలు తప్పవు

తుర్కపల్లి, ఫిబ్రవరి 24(ప్రజా కలం ప్రతినిధి)

విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోర్టు కేసు రిజిస్టర్ ని సక్రమంగా నిర్వహించలేదని డిప్యూటీ తహసిల్దార్ కల్పనకు మెమో జారీ చేశారు. అనంతరం తహసిల్దార్ దేశ నాయక్ తో



రివ్యూ నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలన పాటించని అధికారులకు చర్యలు తప్పవని అన్నారు. కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కు వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కుల ధ్రువీకరణ సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట పదార్థాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులకు రాబోవు పరీక్షలపై పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు .అనంతరం మాదాపూర్ గ్రామంలోని పల్లె దావాఖానాలో రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చిన మహిళలతో ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ జరుగుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ప్రైవేట్ హాస్పిటల్ లోకి వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఉపయోగించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- మీడియా అక్రిడిటేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలి
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫేడరేషన్

భువనగిరి ఫిబ్రవరి 24 ప్రజాకలం:

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉ



పాధ్యక్షులు కొలుపుల వివేకనంద,జిల్లా అధ్యక్షులు పేరబోయిన నరసింహులు,ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం టిడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందన్నారు.జర్నలిస్టులకు హెల్త్ కార్డులు,అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలన్నారు.జర్నలిస్టు లపై దాడుల నివారణకు కమిటీలు ఏర్పాటు చేయాలని,జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం,మహిళ జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించాలన్నారు.ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలి,అంతేకాకుండా కొత్త అక్రిడేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,అలా కాకుండా అర్హులైన వారందరికీ కొత్త కార్డులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.అర్హత ఉన్న చిన్న మధ్య తరహా పత్రికలను ఎంపానమెంట్లో చేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు ఉస్మాన్ షరీఫ్, సామల సిద్ధులు,ఆరె నరసింహ వనం రాజు,ఇటుకల దేవేందర్, చింతల శివ,సాయిబాబు, చింతల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో వ్యక్తి ఆత్మహత్య

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా కలం)



ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. మేఘ్య నాయక్ తండా వాసి లకావత్ వసంత్ (40) 15 రోజుల క్రితం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు గుర్తించి నిజామాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# చిల్లర మల్లారం వేషాలు మానుకో ఎమ్మెల్యే మాధవరం.... కాంగ్రెస్ నేతలు.

- మాయమాటలు చెప్పి ఇంకెంతకాలం అమాయక ప్రజలను మోసగిస్తావు....
- 90 శాతం అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పే నీవు అభివృద్ధి కూడా చూపించాలి...
- ఇకపై నీ అవినీతి చిట్టాను బయటికి తీసి ప్రతి విషయాన్ని ఎండగడతాం అని హెచ్చరించారు.....
- ఎమ్మెల్యేకు కూకట్పల్లి కాంగ్రెస్ నేతల ప్రశ్న...




హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా కలం ప్రతినిధి)

మాయమాటలు చెబుతూ కూకట్పల్లి నియోజకవర్గం అమాయక ప్రజలను ఇంకా ఎంతకాలం మోసగిస్తావు, ఇక నీ మోసాలు, ఆటలు సాగనీయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ అమాయక ప్రజలను మేల్కొలిపే కార్యక్రమాలను చేపడతామని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య మాట్లాడుతూ ....సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ కు చెందిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని, కేవలం నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారని స్పష్టం చేశారు. పుట్టపాక మధు ఇటీవలే చిల్లర దందాలు చేస్తూ, స్థానిక గుడిసె వాసుల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెస్తాడని ముందుగానే గ్రహించి కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆటలు సాగవని తొలగించడంతోనే నలుగురిని వెంటేసుకుని పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేరుతున్నట్లు ప్రకటించుకున్నాడని ఎద్దేవా చేశారు. దీనికి ఎమ్మెల్యే సమర్థించి చిల్లరగాళ్లను సంకనెక్కించుకుని ఓ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు మీడియాలో ప్రకటించుకోవడం సిగ్గుమాలిన పని ఇంకొకటి లేదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాళ్లకే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అదే కార్యకర్తలకు మళ్లీమళ్లీ గులాబీ కండువా కప్పిన దౌర్భాగ్య పరిస్థితి ఇంకొకటి ఉండదని వ్యంగ్యంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిపట్టడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. కార్పొరేటర్లు వెంటేసుకుని బొందలగడ్డలు తిరుగుతున్న ఎమ్మెల్యేకు రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కార్పొరేటర్లను బొంద పెట్టే పరిస్థితి వస్తుంది కాచుకో అంటూ సవాల్ విసిరారు. నియోజకవర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అవి సరిపోవట అని తీవ్రంగా ఆగ్రహించారు. అభివృద్ధికి నిధులు కావాలా లేక సరిపోతలేవని సాకు చెప్పడం ఒక్కటే ఎమ్మెల్యే నేర్చుకున్నాడని అన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com